# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 9, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు



2లో...

## ఆలస్యం కానున్న టిక్కెట్ల ఖరారు



కొనసాగుతున్న కసరత్తు

ఆశావహుల్లో టెన్షన్

బహిరంగ సభపై కాంగ్రెస్ నేతల దృష్టి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతో మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నారు. ఆగస్టు 18 నుండి 25 వరకు హైద్రాబాద్ గాంధీభవన్‌లో దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. వాస్తవంగా సెప్టెంబర్ మొదటి వారంలో టిక్కెట్లు ఖరారు చేయనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పేర్కొంది. ఈ క్రమంలో ఈ నెల 6న హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పెద్దలు, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అభ్యర్థుల ఎంపిక విషయమై విస్తృతంగా చర్చించారు.

2లో...

## గడువులోగా రైతుల రుణాలను రెన్యువల్ చేయాలి



జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** గడువులోగా రైతు రుణమాఫి పూర్తి చేసి నూతన పంటలకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు.

2లో...

2 లో..

## మాదకద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త:** మాదవ ద్రవ్యాల వినియోగంతో ఎదుర్కొనే అనారోగ్య సమస్యలను గురించి ప్రజలతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలపై పోలీస్ కమీషనర్, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్ష



2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతీ మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిపై చేయాలని అనన్నారు గణేష్ ఉత్సవాల సందర్భంగా అసాంఘిక శక్తులు వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టే అవకాశం ఉందని, దీనిపై అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. గణేష్ నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికబద్ధంగా చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు



మధుమోహన్, హనుమ నాయక్, ఎసిపిలు, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులున్నారు.

# గడువులోగా రైతుల రుణాలను రెన్యువల్ చేయాలి

మొదటి పేజి తురువాయి..

జననీ సురక్ష స్కీం లక్ష్యాలు సాధించడం పట్ల కలెక్టర్ బ్యాంకర్‌లను అభినందించారు.అలాగే అర్హులైన వారికి పిఎం స్వానిది కింద మున్సిపాలిటి అర్హులైన వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు లోన్స్ మంజూరు చేయాలని చెప్పారు.ఎస్సి కార్పోరేషన్ పాడి గేదెల యూనిట్‌లు స్వయం సహాయక సంఘాలు ముద్ర ఎస్సి కార్యచరణ ప్రణాళిక స్కీం లక్ష్యం మేరకు రుణాలకు బ్యాంకర్‌లు మంజూరు చేయాలన్నారు. త్వరితగతిన యూనిట్‌లను గ్రౌండ్ అయ్యేల చూసేందుకు ప్రతి మండలంలో ఎంపిడివో అధ్యక్షతన బ్యాంకర్‌లు అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. చేనేత మరమగ్గాల కార్మికులు వ్యక్తిగతంగా వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తం బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలకు సంబంధించి రీ పేమెంట్ పోను అవుట్ స్టాడింగ్ ప్రభుత్వం మాపి చేయనున్నందన చేనేత మరమగ్గాల కార్మికుల వివరాలు వెంటనే అందించాలని జిల్ల కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. సమవేశంలో లీడ్ బ్యాంకు



మేనేజర్ టిఎన్ మల్లికార్జున రావు, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, లీడ్ బ్యాంకు రీజనల్ హెడ్ అపర్ణ,బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి మాత, శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న ఫార్మసీ, రిజిస్ట్రేషన్, ఓపి సేవలు, పాలియేటివ్ కేర్, పోస్ట్ ఆపరేటీవ్ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, జనరల్ వార్డు, ఆసుపత్రి పరిసరాలను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి సేవల కోసం ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలని, దీని వల్ల ప్రజలు ఎక్కువ సమయం వేచి చూడాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రైవేట్‌కు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ ఆసుపత్రిల్లో అందుతున్నాయని, ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన ప్రజలను కోరారు. ఈ



తనిఖీలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ఆర్ఎంఓ డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

### మాదకక ద్రవ్యాల నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లవైపు ఆకర్షణ అయితే వచ్చే నష్టాలు కుటుంబీకులు పొందే దుఃఖాలు వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్మృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలో గంజాయి, గుడుంబా వినియోగం జరగకుండా పూర్తిగా నిరోదించాలని, ఆ దిశగా జిల్లాలోని మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిలువునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి షాపులలో డ్రగ్స్ అమ్మకాలు జరపకుండ పటిష్టచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, జిల్లా వైద్యాధికారి లలిత దేవి, అడిషనల్ డిసిపిలు సి.రాజు(పరిపాలన), ఏ.లక్ష్మినారాయణ (శాంతి భద్రతలు), ఆర్డిఓ కె.మహేశ్వర్, ఎసిపిలు నరేందర్, కరుణాకర్‌రావు, జీవన్‌రెడ్డి, సర్వర్, మాధవి, విజయకుమార్, ప్రతాప్, హరిశంకర్(లీగల్ అడ్వైసర్), అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తాతాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.





# ఆలస్యం కానునన్న టిక్కెట్ల ఖరారు

మొదటి పేజి తురువాయి..

అందరి అభిప్రాయాలను సేకరించారు. మెజార్టీ స్థానాల్లో ఒక్కొక్కరినే ఎంపిక చేయాలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. సమావేశం చర్చలు, అభిప్రాయాల సేకరణకే పరిమితమైంది తప్ప అభ్యర్థులను మాత్రం ఎంపిక చేయలేదు. మరోసారి కమిటీ సమావేశమై పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొనడంతో ఆశావహులు నిరాశ చెందడంతో పాటు వారిలో టెన్షన్ పెరిగింది. అభ్యర్థులను ఎంపిక చేసి ప్రకటించడానికి మరో 10 రోజులు పట్టవచ్చని తెలుస్తుంది. అన్ని కోణాల్లో పరిశీలించి చర్చించి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల సలహాలను, అభి ప్రాయాలను తీసుకుని నిర్ణయించనున్నారు. ఈ నేపధ్యంలో అభ్యర్థుల ఖరారు కొంత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికకు కసరత్తు ప్రారంభించినప్పటికీ ఖరారుకు మాత్రం సమయం తీసుకుంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. దీంతో ధరఖాసు్తలు చేసుకున్న ఆశావహులు మరి కొంత సమయం వేచి చూడక తప్పదు. జాప్యం అవుతున్నా కొద్ది వారిలో టెన్షన్ పెరుగుతుంది. టిక్కెట్లు ఖరారు చేయడంలో ఆలస్యం చేయకుండా త్వరగా ప్రకటిస్తే బాగుంటుందని పలువురు ఆశావహులు అభిప్రాయపడుతున్నారు. టిక్కెట్లు ఆశించి భంగపడ్డ వారిని బుజ్జగించాలన్నా, విభేదాలు తలెత్తకుండా ఉండాలన్నా ఐక్యతా రాగం ఆలపించాలనా ్న ముందుగానే టిక్కెట్లను ఖరారు చేయాలంటున్నారు. లేని పక్షంలో పార్టీ అధిష్టానానికి ఏర్పడే సమస్యలు తలనొప్పిగా మారనున్నాయి. 2018లో కూడా టిక్కెట్ల ఖరారులో జాప్యం జరగడంతో మెజార్టీ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులు స్వపక్షంలోనే సమస్యలు ఎదుర్కొన్నారు. పలు చోట్ల ఎన్నికల్లో నష్టపోయారు. గత అనుభవాలను నెమరువేసుకుని టికె ్కట్లు త్వరగా ఖరారు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అధికార పార్టీ బిఆర్ఎస్ టిక్కెట్లు ఖరారు చేసి 15 రోజులు గడిచింది. అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలుపుకు వ్యూహరచన చేసుకుంటున్నారు. అసమ్మతివాదులను బుజ్జగిస్తున్నారు. గెలుపు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ మాత్రం నేటికీ టిక్కెట్లు ఖరారు చేయకపోవడంతో ఆశావహులు ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సమీకరణలు, పరిస్థితులను బేరీజు వేసుకుని నిరాశ చెందుతున్నారు. హైద్రాబాద్‌లోనే అభ్యర్థులను ఎంపిక చేసి ఎఐసిసి ఆమోదానికి పంపే విధంగా ప్రదేశ్ ఎన్నికల కమిటీ నిర్ణయించింది. బిసిలు, మహిళలు, యువత కూడా ఈ సారి సముచిత ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మరోసారి స్క్రీనింగ్ కమిటీ సమావేశమై ఖరారు చేసిన అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా ఈ నెల 16, 17న హైద్రాబాద్‌లో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, బహిరంగ సభపైనే దృష్టిసారించారు. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపిక ఆలస్యం కానుంది. 16న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. 17న భారీ బహిరంగ సభ హైద్రాబాద్‌లో నిర్వహించి ఐదు అంశాలతో కూడిన డిక్లరేషన్ ప్రకటించనున్నారు. పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, సీనియర్ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ముఖ్య కాంగ్రెస్ నేతలు బహిరంగ సభకు హాజరు కానున్న నేపధ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా కార్యక్రమ విజయవంతంపై దృష్టిసారించారు. ఈ కార్యక్రమాల అనంతరమే అభ్యర్థుల ఎంపిక ఖరారు కావచ్చుంటున్నారు. మరో 10 రోజుల పాటు ఆశావహులు ఎదురుచూడక తప్పదు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జరగబోయే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అధికారం చేజిక్కించుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ఎన్నికల రంగంలోకి దూకనుంది.

# మానేరు వాగులో చిక్కుకున్న రైతులు

**ఇరువురు రైతులను కాపాడిన జిల్లా డీఆర్ఎఫ్ టీం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి మానేరు వాగు అవతల పక్కన చిక్కుకున్న ఇరువురు రైతులను జిల్లా డీఆర్ఎఫ్ టీం కాపాడిన సంఘటన శుక్రవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన అల్లాడి రాజం, మెతుకు ఎల్లయ్య, అను ఇరువురు రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం వాగు అవతల గడ్డలోని రామాంజపూర్ శివారుకు వెళ్లారు. ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారి వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగడంతో మల్లారెడ్డిపేట వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రైతులు వాగు అవతల చిక్కుకున్నారు. మూడు రోజులుగా రైతులు అక్కడే ఉండడంతో వారి వెంట తీసుకెళ్లిన సరుకులు అయిపోవడంతో వారు గ్రామస్థులకు సమాచారమందించారు. వెంటనే గ్రామస్థులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం చేరవేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డీఆర్ఎఫ్, ఇరిగేషన్, ఫీషరీష్, ఫైర్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుతో కలిసి రైతులను సురక్షితంగా కాపాడి కుటుంబాలకు అప్పజెప్పడంతో కథ సుఖాంతమైంది. రైతులను కాపాడటంలో స్థానిక తహసీల్దార్ భూపతి, ఎస్సై మహేష్ లతోపాటు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, కాంగ్రెస్‌పార్టీ, బీజేపి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాలుపంచుకున్నారు.



# డబుల్ బెడ్ రూంల మంజూరు కోసం చింతకుంట ఆధ్వర్యంలో నిరసన

జూలపల్లి,ప్రభాతవార్త :



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మౌనం విడాలి.జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల పేద ప్రజల నుండి స్వీకరించిన 800 పై చిలుకు దరఖాస్తులను అందించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. గత తొమ్మిది ఏళ్ల పరిపాలనలో తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసిన లబ్ధిదారుల ఆశలు ఫలించలేదు. శుక్రవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక వారు పడుతున్న ఇబ్బందులు చూసి ప్రతి ఒక్క ఊరు నుండి ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరమో వారిని గుర్తించి 800 పైగా దరఖాస్తుదారులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కారాల్యయం వరకు ర్యాలీగా వెళ్లి డబుల్ బెడ్రూమ్ అర్హులతో కలిసి ధర్నా చేసి అనంతరం దరఖాస్తులను తహసీల్దార్ బషీరుద్దీన్‌కి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య,అంతటి అన్నయ్యగౌడ్,జడ్పిటిసి మినుపాల ప్రకాష్‌రావు, దన్నయక దామోదర్ రావు,సయ్యద్ మస్రత్,ఎండి సర్వర్,సిరికొండ కొమురయ్య, మెతుకు కాంతయ్య, కొమ్ము పోచాలు,బండి స్వామి,బోట్ల వెంకటేష్,కందుకూరు అంజయ్య, ఆరె సంతోష్,సామ రాజేశ్వర్‌రెడ్డి, నూగిల్ల మల్లయ్య, కాంపెల్లి స్వామి,కనకట్ల అంజయ్య, కొండ్ర సంతోష్,తొంటి మధుకర్,జనస తిరుపతి, కోరుకంటి రవీందర్‌రావు,ఎదుల్ల కనుకయ్య, మల్లెత్తుల కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఉపాధ్యాయులను సన్మానించిన పాఠశాల యాజమాన్యం

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అన్ని వృత్తుల కెల్లా అతి పవిత్రమైంది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలో గురువులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. వారి కృషితోనే విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదుగుతామన్నారు. అలాంటి గురువులను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులందరికి పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సురేష్, ప్రిన్సిపాల్ హరినాథాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అన్నప్రాసన

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ మూడవ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు అనిత, పాఠశాల ఉపాధ్యాయులు సరోజన, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న బ్రిడ్జిలను పరిశీలించిన మంత్రి కొప్పుల

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి కురుసున్న వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జిలను శుక్రవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న బ్రిడ్జి మర్మత్తుల పనులను చేయాలని అధికారులను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎఈ షంషీర్ అలీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, సోల్లేటి సంతోష్, రాఘవరెడ్డి, కంబల్ల తిరుపతి, అజిమేరా భూమనాయక్, పెంటల శ్రీనివాస్, చీరంజీవి నాయక్, లింగయ్య తదితరులు ఉన్నారు.



# ఉరి వేసుకొని ఆత్మహత్య

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల పరిధిలోని పర్లపల్లి గ్రామానికిచెందిన రాగుల సంపత్ భార్య మూడుసంవత్సరాల క్రితం చనిపోగా అప్పటి నుండి రాగుల సంపత్ తాగుడికి బానిసై విరక్తి చెందిశుక్రవారం గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినాడు,ఈ నెల రెండవ తేదీన గ్రామంలోని గుడి హుండీ దొంగతనం విషయంలో మృతుడికి ,గ్రామానికి చెందిన మరొక వ్యక్తికి పోలీస్ వారు అరెస్టు నోటీసులు ఇచ్చి తిరిగి జమనాతుపై గ్రామస్తులకు వారిద్దరిని అప్పగించినారు.ఈ విషయమై మృతుని తండ్రి మొదట గుడి హుండి దొంగతనం కేసులో తన కొడుకుతో పాటు సహ నిందితుడైన వ్యక్తిపై మృతుడి మరణం విషయంలో అనుమానం వ్యక్తం చేయగా ఎల్‌యండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు మృతుని మరణంపై ఉన్న అనుమానాలను నివృతం చేసినారు.జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని చనిపోయినాడని మృతుని తండ్రి కొంరయ్య పిర్యాదు మేరకు ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## -బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు అందరు కృషి చేయాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు స్వామిగౌడ్ అన్నారు.శుక్రవారం అసెంబ్లీ నియెజకవర్గం సమావేశం లింగంపల్లి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు అర్ఎస్ ప్రవిణ్ ద్వారా బిసి ఎస్,ఎస్టి మైనార్టి వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ వాట కేటాయిస్తూ రాజ్యాంగ బద్దమైన పరిపాలన ఫలాలను అందించనున్నారని అన్నారు. ప్రజలను ఓట్ల సమయంలో పావులుగా చుస్తున్నారని అన్నారు. సిరిసిల్ల కేవలం ఒకే వర్గం రాజకీయంగా ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అంకని భాను, బోడ్డు మహేందర్, రాజబాబు, శ్రీనివస్, అనిల్ కుమార్, భాను, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# అదుపు తప్పి బోల్తా పడ్డ కారు

## - క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామ సరిహద్దులో శుక్రవారం టాటా టిగో కారు బోల్తా పడటంతో పలువురికి గాయాలు అయ్యాయి. టిఎస్ 11ఇ యు 0217 అనే కారు నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి రోడ్డు దిగి కింద పడి బోల్తా పడింది. మేడ్చల్ జిల్లా కోకొండకు చెందిన సన్నే రవి కుటుంబ సభ్యులు రాణి, రవి, దేవి, అఖిల్ తమ పిల్లలు లక్ష్మణ్, రాము, రిహాత్ అనే బాలుడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి బాబు అనే నాయకుడు 108కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి, విచారణ చేపట్టారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

## -రూ. 89వేలు స్వాధీనం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో పట్టణంతో పాటూ మేడిపల్లి మండలానికి చెందిన 7గురు పేకాటరాయుళ్లని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. వీరి వద్ద నుండి రూ 89వేల 5వందల నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నివేశన స్ధలాల పట్టాలను పంపిణి చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే

## -రసమయి బాలకిషన్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో శుక్రవారం 12మంది లబ్ధిదారులకు నివేశన స్ధలాల పట్టాలను పంపిణి చేసిన రాష్ట్రసాంస్కృతిక సారధి చైర్మన్ ,మానకొండూర్ శాసన సభ్యులు డా.రసమయిబాలకిషన్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు రావుల రమేష్,మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,పాశం అశోక్ రెడ్డి,ప్రజా ప్రతి నిధులు,పార్టీ శ్రేణులు ,లబ్దిదారులు తదితరులు పాల్గోన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల పరిధిలోని ముత్తారం, లక్కారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ ముత్తారం అసిస్టెంట్ ఇంజనీర్ హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రాల మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ టికెట్ల కేటాయింపుకై దరఖాస్తులు

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుట్ల నియోజకవర్గంలో పోటీ చేసేందుకు గానూ పలువురు బీజేపీ నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. కోరుట్ల నియోజకవర్గం నుండి సురభి భూంరావు తనయుడు సురభి నవీన్‌కుమార్ గత మూడు రోజుల క్రితం దరఖాస్తు చేసుకోగా, జెఎన్.సునీత వెంకట్ శుక్రవారం దరఖాస్తులు చేసుకున్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బీజేపీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఈ సారి బీజేపీ ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యమని, బడుగు, బలహీన వర్గాల నాయకులు జరుగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, నాయకులు మోతె గంగారెడ్డి, వినోద్‌రెడ్డి, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్‌రావు, జలేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జయహో భారత్‌కు మద్దతుగా ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు జయహో భారత్‌కు మద్దతుగా శోభాయాత్రను పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నుండి మన దేశానికి భారత్ అని పేరు ఉండేదని, కాని 19వ శతాబ్దంలో బ్రిటిష్ పాలకులు మన దేశానికి వలస వచ్చి మన దేశాన్ని ఆక్రమించి వాళ్ల గుప్పిట్లో ఉంచుకొని సింధూనదిని ప్రామాణికంగా చేసుకొని ఇండస్ నది ద్వారా ఇండియాగా నామకరణం చేశారన్నారు. బ్రిటిష్ వాళ్ల మన దేశాన్ని వదిలి వెళ్లిన తర్వాత కూడా భారత్ కాస్తా ఇండియాగా పిలువబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం, మాతాజీలు, ప్రబంధకారిని సభ్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08 :



మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన రుద్రవరం అజయ్(27)అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రుద్రవరం అజయ్‌కి వారం రోజుల క్రితం జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ఒమేగా హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించగా అక్కడి వైద్యులు వైద్య పరీక్షల అనంతరం డెంగ్యూ పాజిటీవ్ వచ్చిందని తెలిపారు. జ్వరం విషమించడంతో కరీంనగర్‌లోని మరో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అజయ్ మృతిచెందిన విషయం తెసుకున్న కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో పదిరోజుల్లో మూడు డెంగ్యూ పాజిటీవ్ వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వెంటనే గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో గత కొద్దిరోజులుగా ప్రజలు విషజ్వరాలతో మంచాన పడ్డ వైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## మెట్‌పల్లిలో పర్యటించిన మంత్రి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పట్టణంలో పలువురి వివాహ, గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. అంతకు ముందు మంత్రికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమం కోసం బిఆర్ఎస్ పెద్దపీట

**- రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్**

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08 :



దేశంలో ఎక్కడలేని విధంగా బిఆర్ఎస్ పార్టీ గౌడ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేసి అభివృద్ధికోసం కృషిచేస్తుందని రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం గౌడ సంక్షేమం కోసం పట్టించుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడ సోదరులకు వెన్ను దన్నుగా నిలుస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం గౌడ కులస్తులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బివిఆర్, గౌడ సంఘం ఆధ్వర్యంలో రవికుమార్‌కు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు ఉండింటి సులోచనశ్యామ్సున్, పిట్టల కవితమధు, పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి ప్రభాకర్, గౌడసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ మురళి, తాళ్లపల్లి పర్శరాములు, అనిల్‌గౌడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మనోజ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:



కళామతల్లి ముద్దు బిడ్డ గద్దర్ అని ..ప్రజల హృదయాల్లో గద్దర్ పాట చిరస్థాయిగా నిలిచి ఉంటుందని తిమ్మాపూర్ మండలానికి చెందిన కళాకారుల మండలి-ప్రజా ఐక్యవేదిక సంఘం సభ్యులు అన్నారు.నల్లగొండ గ్రామంలో మండలానాకి చెందిన కళాకారుల ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి కళాకారులు,ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ గళంతో గద్దర్‌ను కీర్తించి,కోవొత్తులతో నివాళులర్పించి,రెండు నిమిషాలు మౌనంపాటించారు. గద్దర్‌లేని లోటును ఎవరు తీర్చలేరని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు ,తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్,డా.ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక సర్పంచ్ దమ్మనవేని శోబా నర్సింగరావు,ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,కళాకారుల సంఘంజిల్లా అధ్యక్షులు అలివేలు సమ్మిరెడ్డి,సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సర్పంచ్‌లు మేడి అంజయ్య,రావుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.




## పలు సంఘాలకు ప్రొసిడింగ్స్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు సంఘాల అభివృద్ధికై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు, కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు అందజేశారు. పట్టణంలోని దాగ్ బంగ్లా ఈద్గా మసీద్ అభివృద్ధికి రూ. 10లక్షలు, కాముడు పెంట యూత్ భవన నిర్మాణానికి రూ. 5లక్షలు, స్లాటర్ హౌజ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5లక్షలతో రూ. 20లక్షల విలువగల ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మైనార్టీ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, పుష్పార్చన నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకలో పాల్గొన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మెన్ బూరుగు రామస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాసం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిశెట్టి భూంరెడ్డి, అంజయ్య, గంగాధర్, వెంకట్రాములు, రహణ, గంగాదర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, రమేష్, కిరణ్, భూమయ్య, సతీష్, శ్రీనివాస్, పురుషోత్తం, ఆలయ అర్చకులు మధుసూదనచారి, తిరుకోవెల ప్రసాద్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## ఎంఈఓకు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కోరుట్ల ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు గంగుల నరేశంను కోరుట్ల ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు చౌకి రమేష్, ప్రధాన కార్యదర్శి కుడేల రాజేంద్రప్రసాద్, కోశాధికారి దీపక్, తుమ్మనపల్లి సత్యనారాయణ, బండి మహదేవ్, నాగభూషణం, నరేష్, వెంకటేష్, రహీం పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**-చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

కొడిమ్యాల,ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.శుక్రవారం కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే రవిశంకర్ హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి,యువకులు ఫామ్ 6 ద్వారా ఓటర్‌గా నమోదు కొరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.మార్పులు,చేర్పులు ఉంటే సవరించుకోవాలని,ఓటర్ నమోదుకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేయడం జరిగింది.అనంతరం ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి,మండలంలోని గ్రామాల సర్పంచులు,



ఎంపిటిసిలు,ఎపియం,ఐసిడిఎస్ సూపర్వైజర్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సెర్ప్ సీసీలు,బిఎల్‌వోలు,సెర్ప్ వివోఏలు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీ పాయింట్‌లలో వచ్చిన తేడాలను సరిచేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల బదిలీలులో పొరపాట్లను సవరించాలని మొదట ఆన్‌లైన్‌లో బదిలీకి ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యా యులకు వచ్చిన పాయింట్‌లకు,విద్యాశాఖ అప్రూవ్ అయిన పాయింట్స్ కేటాయింపులో తగ్గుదల కనిపించాయి. తక్షణమే సాంకేతిక సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్,జిల్లా విద్యాధికారి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలో నూతనంగా యూడైస్ నంబర్ కేటాయించబడిన అన్ని ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేడర్ పోస్టులను కేటాయించాలని కోరారు.బదిలీలు,పదోన్నతులు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాధికారికి ప్రాతినిధ్యం చేశారు.

## కాంగ్రెస్‌పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కడారి మల్లేశం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన కడారి మల్లేశంను కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కాడారి మల్లేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి,మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్,చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం,పిసిసి మెంబర్ గోగురి మహిపాల్‌రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ,గుడి మల్లికార్జున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా ఉట్ల పండుగ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఎద్ల పండుగ వేడుకల్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులను దేవస్థానం నుండి ఊరేగింపుగా ఇసుక స్తంభం వద్దకు తీసుకువచ్చారు.ఇసుక స్తంభం వద్ద గల విశ్రాంతి మండపంపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు.అనంతరం అర్చకులు వేదపండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివరగా వేదికపైన కట్టిన ఉట్లను కొట్టి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు,అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబానికి చెక్కుల పంపిణీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామానికి చెందిన బరిగె సాగర్,గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన మొగిలి వెంకటేష్ విద్యుత్ షాక్‌తో మరణించడంతో వారి కుటుంబానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 5 లక్షల చొప్పున చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి,వైస్ ఎంపిపి ప్రసాద్,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కృష్ణారావు,కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు,విద్యుత్ శాఖ ఎడిఈ బాల లింగం,ఏఈ శ్రీనాథ్,సబ్ ఇంజనీర్ జగదీష్,జెఎల్‌ఎంలు నాయకులు పులి వెంకటేష్ గౌడ్,తిరుపతిరెడ్డి,సురేష్,శ్రీనివాస్‌రెడ్డి,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చిల్వకోడూర్‌లో పోషణ మాసం కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణమాసం కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ పోషణమాసం ప్రాముఖ్యత,తల్లిపాల ప్రాముఖ్యత,తల్లిపాల విశిష్టత,ఎత్తుకు తగ్గ బరువులు,గ్రోత్ కార్డులపైన అవగాహన కల్పించారు.రోజు ఆహారంలో చిరుధాన్యాలు,తృణదాన్యాలు, రాగులు,సజ్జలు,కొర్రలు,సాధువులు,సామలు,ఆర్కలు,జొన్నలు తీసుకో వాలని,ప్రతి ఇంటిలో పెరటి తోటల పెంపకం,ఆకుకూరలు, కూరగాయలు,పండ్ల మొక్కలు పెంచాలని తల్లులకు వివరించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,రవిరాజ్ ఖలిక్ పాషా,ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్స్,నర్మదా,విజయ,ఐకెపి వివోలు, వాణి,సులోచన,ఆశలు,వకుల,స్వప్న,గర్భవతులు,బాలింతలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆధ్వర్యంలో పోషణ మాసం ర్యాలీ

మల్యాల, ప్రభాత వార్త:

పోషణ మాసంలో భాగంగా మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైనా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నా రు. అంతేకాకుండా న్యూ ఓటర్ నమోదు పై కూడా అవగాహన కల్పించారు: ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి సుదర్శన్, వంచాయతీ అధికారి వాసవి అంగన్‌వాడీ, సూపర్వైజర్ రాజశ్రీ, మల్యాల కమిటీ సభ్యులు ఐకెపి మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా సామూహిక వరలక్ష్మి పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని శక్తి గణపతి దేవాలయంలో శక్తి గణపతి పూజలో అభిషేకాలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.శ్రావణ శుక్రవారం 4వ వారం సందర్భంగా విశేష సంఖ్యలో మహిళలు పాల్గొని సామూహిక వర లక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రణయ్ దేవాలయంలో మహిళలచే వర లక్ష్మి వ్రతాన్ని పూజలను నిర్వహించారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమి రమణ,ప్రధాన కార్యదర్శి ఉప్పు లంచ శ్రీను,కోశాధికారి బండ స్వామితో పాటు కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు జ్యోతి పాఠశాల విద్యార్థుల ఎంపిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాంబజార్‌లో గల జ్యోతిహైస్కూల్ విద్యార్థులు ఈనెల 9,10,11వ తేదిలలో నిర్మల్ జిల్లాలో జరిగే అరవ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన బాలికల విభాగంలో శరణ్య,సంజన,వైష్ణవి,రాగిణిలు బాలుర విభాగంలో రోహిత్,విశ్వ రోహన్,తౌహిద్‌లు ఎంపికయ్యారు.ఎంపికైన క్రీడాకారులను జ్యోతి పాఠశాల డైరెక్టర్ బి.హరి చరణ్‌రావు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యమిచ్చి ఆరోగ్యమును పెంపొందించుకోవాలని అలాగే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు వ్యాయామం తప్పకుండా చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు,మౌనికరావు,అజిత,పి.ఈటిలు గౌతమ్, సుభాష్,నిఖిల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో పోషణమాసం కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని తారకరామా నగర్ వార్డులో శుక్రవారం పోషణమాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ కిశోర్ బాలిక దశ నుంచి పూర్తి సమితులు ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు,తల్లులకు రక్తహీనత నివారణకు వ్యాధి నిరోధక శక్తినిచ్చేటువంటి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,మిల్లెట్స్,వంటి పూర్తి సంపూర్ణ పోషకాహారాన్ని తీసుకోవాలని ప్రతి ఇంట్లో కూడా పెరటి మొక్కలు పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని,ఇంకుడు గుంతలు కూడా ప్రతి ఇంట్లో నిర్మించుకోవాలని,18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా ఓటరుగా నమోదు చేయించుకోవాలని సీనియర్ సిటిజన్స్ అందరూ ఫాం 8 వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య,మెడికల్ ఆఫీసర్ స్పందన,ఎఎన్ఎం సమత,మహిళా సాధికారిక బృందం కో ఆర్డినేటర్ అశ్విని,హేమశ్రీ,చైల్డ్ హెల్ప్ లైన్ రజిత,అంగన్వాడీ టీచర్స్ వసంత,వనిత,రజిత,ఆశలు మంజుల,జయలలిత,గర్భిణీలు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**-కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు**

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వైద్యులు సమయపాలన పాటించి ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు వార్డులలో తిరిగి రోగులకు అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యులతో సమావేశమై ఆరోగ్యశ్రీ నిధుల దారి మళ్ళింపుపై పలువురు ఆరోపణలు చేశారని వాటి గురించి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిదులు మంజూరు చేస్తూ కృషి చేస్తుం దన్నారు. ఇప్పటికే 70పడకల ఆసుపత్రి ఉండగా మరో 30పడకల కోసం నూతన బిల్డింగ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద అందించిన సేవలకు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అత్యధికంగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీటితో ఆసుపత్రి అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో కొందరి నిర్లక్ష్యం వల్ల అందరికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కల్గకుండా చూసుకోవాలన్నారు. గర్భిణిల ఆరోగ్యాలపై దృష్టి సారించి నార్మల్ డెలివరీలు చేయాలని రోగులకు సరిపడా అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, నాయకులు సూపరిండెంట్ సాజిద్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-తహసీల్దార్ జి.ప్రసాద్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




18సం.లు నిండిన యువత ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జి.ప్రసాద్, ఎంపిడిఒ ప్రభు, సర్పంచ్ నేమూరి లతలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో శుక్రవారం ఓటు హక్కుపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. అలాంటి ఓటు విలువని ప్రతి ఒక్కరు తెలుసుకుని ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారితో పాటు గతంలో ఓటు హక్కు కల్గి ఉండి అందులో మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే వారు ఆయా బూత్ లెవల్ ఆఫీసర్ల వద్ద గాని, మీ సేవలో గాని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఓటు హక్కుపై మహిళలు, గ్రామ ప్రజలు సుభాష్ చంద్రబోష్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్ళి మానవహారం చేపట్టి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిమ్మని రాములు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, ఉపసర్పంచ్ రాంరెడ్డి, పంచాయితీ కార్యదర్శి సాయినాథ్, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీలు, ఆశాలు, విఓఏలు, మహిళా సంఘ సభ్యురాలు, నాయకులు నేమూరి సత్యనారాయణ, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయ కళాశాలలో విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటింగ్‌పై శుక్రవారం అవగాహన కల్పిం చారు. ఈ కార్య క్రమానికి ఆర్డీఒ రాజేశ్వర్, ఎమ్మార్వో రాజశేఖర్, కళాశాల కరస్పాం డెంట్ ఇల్లెందుల శ్రీనివాస్‌లు హాజరై విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆర్డీఒ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు భారత పౌరులుగా ఓటర్‌గా నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అలాగే మొట్టమొదటిసారిగా ఓటు హక్కు కల్గిన వారు ఓటు వేసే విధానం , ఓటింగ్ యంత్రం ద్వారా వారికి అవగాహన కల్పించారు. కాగా ఆర్డీఒ, ఎమ్మార్వోలను కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, బిఎల్ఓ నజీమా, అధ్యాపకులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## గంగపుత్ర నూతన భవనానికి రూ.4లక్షలు మంజూరు

**- భూమి పూజ చేసిన జివిఆర్**

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08 :



మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిధుల ద్వారా రూ.4లక్షల రూపాయలు మంజూరు చేశారు. శుక్రవారం సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కుల సంఘాల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు పిట్టల కవితమధు, ఉండింటి సులోచనశ్యామ్సన్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాచకట్ల సుదర్శన్, ఉపాధ్యక్షుడు దేశబోయిన వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి పిండి సందీప్, గౌరవ అధ్యక్షుడు చల్లూరి సత్యనారాయణ, రాచకట్ల వెంకటస్వామి, శంకర్, చల్లూరి మల్లేశం, మాకు సంజీవ్, నాయకులు పాల్గొన్నారు.

## కొనరావుపేటలోపోషణ మాసోత్సవాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొనరావుపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమది మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. కాగా పిల్లల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని మంచిపోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ కోరెపు శ్యామల, మురళి, ఉపసర్పంచ్ మారు జనార్ధన్‌రెడ్డి, విడిసి చైర్మెన్ ప్రవీణ్, వైస్‌చైర్మెన్ రాము, వార్డు సభ్యులు పరందాములు, అనసూర్య, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, సుజాత, స్వప్న, అంగన్‌వాడీ ఆయాలు, హెల్త్ సూపర్‌వైజర్ శ్వేత, ఎఎన్‌ఎం సరోజ, ఆశా కార్యకర్తలు, కారోబార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ మోతీరాంను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల మోతీరాం భార్య వసంత అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అడుకుంటామన్నారు. ఆయన వెంట సర్పంచ్ కదిరే శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ డి. శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ రాజు, నాయకులు తిరుపతినాయక్, పూడూరి ప్రవీణ్‌లు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎంపిపి జాజాల భీమేశ్వరి**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని ఎంపిపి జాజాల భీమేశ్వరి తెలపారు. మండలంలోని గోధూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాని న్ గ్రామ సర్పంచ్ సోమ ప్రబాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపిపి జాజాల భీమేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వర్షాలు బాగా కురుసు _్తన్న నేపథ్యంలో తమ ఇంటి పరిసరాలలో నీటిని నిలువ ఉంచుకోవద్దని అలాగే వృధా నీటిని రోడ్లపై వదలకుండా తగు జాగ్రలు తీసుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామ పంచాయితీ అందించిన తడిపొడి చెత్తబుట్టలలో వేర్వేరుగా చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి అందించి సహకరించాలని సూచించారు. గ్రామంలోని నీటి కుంటలపై నిలిచిన నీరుపై లార్వా వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్‌తో పాటు ఆయిల్‌బాల్స్ వేయాలని పంచాయితీ సిబ్బంది సూచించారు. అంతకు ముందు ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి రాజన్న, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసుకున్న బిజెపి నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ భాగ్యనగర్ నాంపల్లి పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి డా.జెఎన్.సునీతా వెంకట్, మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ బిజెపి ఎంపిటిసి ఆరె రాజేంధర్‌లు శుక్రవారం తమ దరఖాస్తులను సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బసవ లక్ష్మి నర్సయ్య, సీనియర్ నాయకులు గుంటుక సదాశివ్, గంగాధర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సుదర్శన్, గంగాధర్, సంకు నరేంధర్, డా.జెఎన్.వెంకట్, తదితరులు పాల్గొన్నారు

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పాలన

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**
**- బిఆర్ఎస్‌లో పలువురి చేరిక**

ముత్తారం, ప్రభాతవార్త.



దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంక్షేమ పాలన అందుతుందని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం ఐలయ్య, తాండ్ర ఓదెలు, సల్పల కరుణాకర్, బోగం వెంకటేష్, బోగం రవీందర్, రాగం రమేష్, ఒడ్నాల రవి, ఒడ్నాల రాము, మూగ శంకర్, సమ్మెట అశోక్, రత్న శంకర్, కొత్తపల్లి శంకర్, పావునూరి వెంకటేష్, రత్న సూర్య తేజ, దామ రాజు, నిమ్మతి వంశీలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు బిఆర్ఎస్‌లో చేరగా, మంథనిలోని రాజగృహలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శుక్రవారం వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మారోమారు బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చి, సిఎంగా కెసిఆర్‌తో హ్యాట్రిక్ కొట్టించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మాజీ కమాన్‌పూర్ మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు నాంసాని సమ్మయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, అడవీ శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, మాజీ సర్పంచ్ దూబాసి దేవేంద్ర శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మెంగాని తిరుపతి, ఎస్సీ మాజీ మండల అధ్యక్షులు భూపల్లి మొగిలి, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, మాజీ సర్పంచ్ చెల్కల అశోక్ కుమార్, పెయ్యాల రవీందర్ తదితరులున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- ఆకట్టుకున్న చిన్నారులు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పుర వీధుల గుండా చిన్నారులు కృష్ణుల, గోపికల వేషా ధారణలతో నృత్యాలు చేస్తూ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసిన కృష్ణుడు మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి అని కొనియాడారు. మహా భాగవతం కథను విన్నా, దృశ్యాలను తిలకించిన జీవితానికి సరిపడా విలువలెన్నో బోధ పడుతాయని, ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోందని అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నాడని, అందుకే ఆయనను అందరూ ఇష్టదైవంగా కొలుస్తున్నారని, వివిధ రూపాల్లో, సాంప్రదాయాలతో, భక్తి ప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెచ్చాయని, గీతోపదేశం ద్వారా అర్జునుడికి సత్య దర్శనం చేసి, కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని ముందుండి ముందుకు నడిపాడన్నారు. ఆ విధంగా భగవద్గీతను లోకానికి ఉపదేశించి, శ్రీ కృష్ణుడు జగద్గురువు అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు మెంగాని శ్రీనివాస్, సభ్యులు మర్రి రాజు, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, చంద్రకళ, రవి, భూ జ్యోతి, మమత, స్వప్న తదితరులున్నారు.

## 10 నుంచి ముత్తారంలో సామాజిక తనిఖీ గ్రామ సభలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో ఈ నెల 10 నుంచి 15 వరకు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎపిఓ దయామణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న మండలంలోని ఇప్పలపల్లి, మైదబండ గ్రామాల్లో, 11న అడవి శ్రీరాంపూర్, కేశనపల్లి, మచ్చుపేట, ఖమ్మంపల్లి, పారుపల్లి గ్రామాల్లో సభలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా 14న దరియాపూర్, ఓడేడు, సీతంపేట, లక్కారం, పోతారం గ్రామాల్లో, 15న ముత్తారం, హరిపురం గ్రామాల్లో ఈ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. గ్రామ సభలో చేపట్టిన తనిఖీల ఆధారంగా ఈ నెల 16న ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో 10గంటలకు సామాజిక తనిఖీ వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 40.64 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వివిధ హుండీల ద్వారా భక్తులు సమర్పించిన వివిధ కానుకలను శుక్రవారం లెక్కించారు. 30 రోజులకు గాను హుండీ ఆదాయాన్ని లెక్కించగా నగదు రూ. 40 లక్షల 64 వేల 997 ఆదాయం సమకూరినట్లు ఆల య అధికారులు పేర్కొ న్నారు. ఇందులో మిశ్రమాన్ని ఒక కిలో 700 గ్రాములు, బంగారం 70 గ్రాములు, విదేశీయుల కరె న్సీలు 25 లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, కరీంనగర్ సహాయ కమీషనర్ చంద్రశేఖర్ తో పాటుగా ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గులాబీ బైక్‌తో ఎమ్మెల్యే రవి శంకర్ ప్రచారం

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని, బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతూ మల్యాల మండలం బలవంతపూర్ గ్రామానికి చెందిన తెడ్డు సురేష్ అనే కార్యకర్త ప్రత్యేకించి ద్విచక్రవాహనంకు గులాబీ రంగు వేయించి ప్రచార రథం ఏర్పాటు చేశాడు శుక్రవారం మల్యాలలో కార్యకర్తల సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే రవి శంకర్ కి తాను ప్రత్యేకించి ఏర్పాటు చేసిన గులాబీ ప్రచార వాహనం ను కార్యకర్త సురేష్ ప్రదర్శించాడు. ఎమ్మెల్యే రవి శంకర్ ఫోటోతో పాటు కేసీఆర్ మల్యాల సర్పంచ్ సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి ఫోటోలతో గులాబీ రంగుతో బైక్ ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే రవి శంకర్ సురేష్ ని అభినందించారు.

## పీస్ కమిటీ సభ్యులతో రామగిరి పోలీస్ సమావేశం

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండల పరిధిలో గల అన్ని గ్రామాల సభ్యులుగా ఉన్న పీస్ కమిటీ తో శుక్రవారం రామగిరి పిఎస్ ఆవరణలో ఎస్సై కటికే రవి ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వినాయక చవితి మరియు మిలాద్ ఉన్ నబి పండుగలను పురస్కరించుకొని అందరూ శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని దానికి తగిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల గురించి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటూ, ఏదైనా అత్యవసర పరిస్థితులు అయితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించే విధంగా 24 గంటలు ప్రతి ఒక్కరు బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ సమావేశంలో పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## జాబితాపూర్‌లో పోషణ మాసం కార్యక్రమం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో బుధవారం అంగన్వాడీ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల సిడిపివో ఎం.వీరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో పెరటి తోటను ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలందరి పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు, పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలు రోజువారి తీసుకోవాల్సిన పోషకాహారం, మిల్లెట్స్ ప్రాముఖ్యత వైవిధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.జానకి, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీధర్, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గంగజమున, ఉమారాణి, స్వరూప, కళావతి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ ప్రచార రథాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



శ్రీ లోక మాత పోచమ్మతల్లి ఆలయ 61వ వార్షికోత్సవం ఈ నెల 11 సోమవారం నుండి 14 గురువారం వరకు జరుగనున్నాయి. ఈ ఉత్సవ వేడుకలకు సంబంధించి ప్రచార రథంను శుక్రవారం జగిత్యాల మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ అమ్మవారుకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కూతురు రాజేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల్‌చారి, రాఘవచారి, జనగామ గంగాధర్, కొయ్యడ సత్యనారాయణ, రమేష్, కుమార్, హరి వడ్లూరి ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయలంలో ఏర్పాటు చేసిన వేడుకలను అర్చకుడు కొండమాచారి వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం కృషితో ఎదగాలి

- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత







**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** మహిళలు స్వయం కృషితో ఎదగాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు. పట్టణంలోని సుమంగళి గార్డెన్స్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన మెగా రుణ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా రుణ మేళా నిర్వహించి వివిధ మహిళా సంఘాల సభ్యులకు వారి అర్హత మేరకు విరివిగా త్వరితగతిన రుణాలు మంజూరు చేయడం సంతోషమన్నారు. అలాగే బ్యాంకు ద్వారా రుణాలు పొంది రిపేమెంట్ చేయడంలో 99 శాతం ఉందని రాబోవు రోజుల్లో 100 శాతం రిపేమెంట్ ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని మెప్మా, సెర్ప్ సిబ్బందికి సూచించారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అంతే కాకుండా ప్రతి ఒక్క మహిళా సంఘం అనే కాకుండా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శంకర్ హెంబ్రం మాట్లాడుతూ యుబిఐ ద్వారా మహిళలకు సంబంధించి మహిళా సంఘాల రుణాలతో పాటు ప్రత్యేకంగా కూడా పలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వ్యాపారం ప్రారంభించి మరికొంత మందికి ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నించే మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. యూనియన్ బ్యాంక్ అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మెగా రుణ మేళాలో ఆరు బ్రాంచిలకు సంబంధించిన పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన 205 మహిళా స్వశక్తి సంఘాలకు గాను 21 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, ఛీఫ్ మేనేజర్ సరక్ గుప్తా, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధు సూదన్, మెప్మా ఎఓ శ్రీనివాస్, యూబిఐ వివిధ శాఖల మేనేజర్లతో పాటుగా సెర్ప్ ఎపిఎంలు, సిసిలు, వీఓఏలు, మెప్మా టిఎంసి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిపి భవనాలను త్వరగా నిర్మించాలి

- అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు - ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలి
- అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులపై అదనపు కలెక్టర్ జిల్లాలోని ఎంపిపిఓలు, ఎంపిడిఓలు, తాహశీల్దార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఏఈ, డిఈలు సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 173 గ్రామ పంచాయతీ బిల్డింగులు మంజూరు కాగా ఇప్పటి వరకు 124 గ్రామ పంచాయతీ భవనాలు గ్రౌండ్ అవడం జరిగిందని, మిగిలినవి గ్రామ పంచాయతీల బిల్డింగ్ పనులు ఒకవారంలో గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. గొల్లపల్లి, వెల్గటూర్ గ్రామాలలో పంచాయతీ బిల్డింగ్ పనులు మందకోడిగా సాగటం గుర్తించి 100 శాతం పురోగతి కనపడేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత సమావేశానికి ఇప్పటికీ పంచాయతీ భవన నిర్మాణాలు 43 పురోగతి కనపడిందని సంబంధిత అధికారులు పూర్తిచేసే దిశగా ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నారని ఇదేపని విధానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో 18 మండలాల్లో 36 గ్రంథాలయాలు (రీడింగ్ రూమ్స్)కు సంబంధించిన పని జిల్లా గ్రంథాల సంస్థతో సమన్వయం చేసుకొని, మంజూరు చేయించుకొని, ఒక వారంలో కంప్లీట్ చేయాలని అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అధిక వర్షాలు నేపథ్యంలో గ్రామాలలో ప్రజలు వ్యాధులకు గురికాకుండా శానిటేషన్‌పై దృష్టి సారించాలని డ్రైనేజీ, వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ చేయించి పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్వీప్ కార్యక్రమంపై ఓటర్ నమోదు పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఈఈపిఆర్ రెహమాన్, డిపిఓ దేవరాజు, డిఎల్పిఓలు, అన్ని మండలాల ఎంపిడిఓలు మండల పంచాయతీ అధికారులు, ల్యాండ్ సంబంధిత సమస్యలు ఉన్న ఎమ్మార్వోలు, ఇంజనీరింగ్ అధికారులు, లైబ్రరీ అధికారులు పాల్గొన్నారు.

## భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంచాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి డైరెక్టర్లు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రావులు భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తి పెరుగుదలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్జీ 2 నుంచి జీఎం ఎల్‌వి. సూర్యనారాయణ, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, అఫిషియేటింగ్ మెనేజర్ వి. తిరుపతి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. అన్ని భూగర్భ గనులలో బొగ్గు ఉత్పత్తి వివరాలు, పని స్థలాలు, యంత్రాల పని తీరు, పని స్థలాల అనుమతులు, భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై చర్చించి, రాబోయే రోజుల్లో భూగర్భ గనుల్లో ఎల్‌హెచ్‌డి, ఎస్‌డిఎల్, కంటిన్యూస్ మైనర్ యంత్రాల పనిని మెరుగు పరుచుకొని ఉత్పత్తి పెంచే విధంగా నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు.

# పెంచిన వేతనాలకు బడ్జెట్ విడుదల చేయాలి

- సిఐటియూ జిల్లా కన్వీనర్ సులోచన డిమాండ్ - జిల్లా విద్యాధికారికి కార్మికుల వినతిపత్రం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పెంచిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేయాలని కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించాలని లేదా మెనూను సవరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా విద్యాధికారికి కార్మికుల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కన్వీనర్ సులోచన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేసి వేతనాలు చెల్లించాలని కోరారు. బిల్లులు తక్షణం చెల్లించాలని, కోడిగుడ్లకు అదనంగా కేటాయించాలని గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, అవసరమైన గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు పెరిగిన జీతం ఇంత వరకు ఇవ్వలేదని పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదని కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పెరిగిన వేతనం చెల్లించేందుకు బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసి పెట్టిన వారికి బిల్లులు రాలేదని, దీంతో కార్మికులు అప్పుల పాలయ్యారని అన్నారు. పెరిగిన వేతనాన్ని వెంటనే ఏరియల్‌తో సహా చెల్లించాలని, కొత్త మెనూను సవరించాలని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ 2 జిఎం



**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఆర్జీ 2 ఏరియా జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి పూలబొకే అందజేశారు. ఆయన వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె. సునీత ఉన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన చల్మెడ

- నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమెరికా, దుబాయ్ పర్యటనలను దిగ్విజయంగా పూర్తిచేసుకొని గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

## కిశోర బాలికల్లో రుతుస్రావ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలి

- డీఆర్‌డీఓ శ్రీలత, డీడబ్ల్యూఓ సరస్వతి




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించే కిశోర బాలికలకు రుతుస్రావ పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పిలుపునిచ్చారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 75 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల మహిళా ఉపాధ్యాయులకు, స్వశక్తి కాలేజీలో రుతుస్రావ పరిశుభ్రత ఆవశ్యకత, ఆరోగ్యపు అలవాట్లు, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సుశిక్షితులైన శిక్షకులచే, శిక్షణ కార్యక్రమం నిర్వహించగా డీఆర్‌డీఓ, డీడబ్ల్యూఓలు ముఖ్యఅతిధులుగా పాల్గొని ఆడపిల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగితేనే భవిష్యత్తు బంగారంలా ఉంటుందని పేర్కొన్నారు. యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి సమన్వయంతో వీడియోలు, ప్రజెంటేషన్లు, ఆనిమేషన్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ సాజిదా అతహార్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శిల్పారెడ్డి జిల్లా ఫ్లోరోసిస్ కార్యక్రమ అధికారి, ఇరువురు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆడపిల్ల ఎదుగుతున్న క్రమం, రుతుస్రావ సమయంలో ఇబ్బందులు, పరిశుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. జిల్లాల్లో భేటీ బచావో బేటి పడావో ద్వారా 38 ఋతు స్రావ వ్యర్థాల బస్మీకరణ యంత్రాలు, వారధి ద్వారా 25 ఋతు స్రావ వ్యర్థాల బస్మీకరణ యంత్రాలు(63) పాఠశాలలకు సరఫరా చేయగా, అవి కచ్చితంగా అందుబాటులోకి రావాలని, పిల్లలు వాడిన ప్యాడ్స్‌ని సురక్షితంగా తొలగించుటకు ఈ యంత్రాలను ఉపయోగించుకోవాలని జిల్లా సంక్షేమ కార్యాలయ జెండర్ స్పెషలిస్ట్ శైలజ యంత్రంపై అవగాహన కల్పించారు. గ్రామాలలోని పాఠశాలల్లో స్వచ్ఛ భారత్ యూనిసెఫ్ సమన్వయంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామీణ కిశోర బాలికల్లో అవగాహనతో పాటు, పారిశుద్ధ్య వసతుల, నిర్వహణలో స్వచ్ఛభారత్ వరంగా తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్‌బీఎం జిల్లా సమన్వయకర్త రమేష్ పేర్కొన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి కారకాలు, జాగ్రత్తలు, పాటించవలసిన పద్ధతుల గురించి డాక్టర్ శిల్పారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం వేణుప్రసాద్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, వెంకటేష్, డీడబ్ల్యూఓ ఆఫీసు రోహిణి, వసుంధర, ఉపాధ్యాయులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్‌రావు

**- సీసీ రోడ్లు, ఎస్‌డబ్ల్యూజీ డ్రైనేజీ పనులకు భూమీ పూజ**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశీర్వదించి ఆదరించాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 15వ డివిజన్‌లో మేయర్ యాదగిరి సునీల్‌రావు పర్యటించారు. కార్పొరేటర్ నాగ సముద్రం జయలక్ష్మీతో కలిసి నగరపాలక సంస్థకు చెందిన 3 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ప్రారంభం చేసిన పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ నాయకత్వంలో సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేలా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో అన్ని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌లను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి, నగర అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ మహేందర్, డీఈ లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దూలం సంపత్ గౌడ్, రాజు, వరాల నారాయణ, విద్యా సాగర్, ప్రవీణ్, ఇతర మహిళ నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందనసభకు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి క్రీడలు చాలా ఉపకరిస్తాయని, వాటి ద్వారా విజయాలను సునయాసంగా సాధించవచ్చని, పాఠశాల స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు చేయూతనిచ్చి వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సీనియర్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో కళాశాలకు చెందినటువంటి ఎం.వెంకటరమణ, జి.ప్రణయ్, ఎ.కార్తికేయ, ఎల్.విక్షిత్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిర్మల్‌లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలోను నిర్ణయాత్మక పాత్ర పోషించి సంచలనాత్మక విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి క్రీడలకు మరింత వన్నె తేవాలని ఆకాంక్షించారు. విజేతలను అభినందిస్తూ పుష్పగుచ్చాలతోపాటు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


# అత్యంత అరుదైన ఫిలిగ్రీ కళకు గుర్తింపు

**- జీ 20 సదస్సులో కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ**






**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** అత్యంత అరుదైన ఫిలిగ్రీ కళకు ప్రత్యేక అరుదైన గుర్తింపు లభించింది. ఈ కళను హైద్రాబాద్‌కు ఇవాంకా ట్రంప్ వచ్చినప్పుడు స్టాల్ ఏర్పాటు చేసుకునే అవకాశం దక్కగా ఇప్పుడు ఏకంగా జీ20 సమ్మిట్ ప్రతినిధులకు అలంకారంగా మారబోతోంది. కరీంనగర్ కళాకారులు చేతిలో రూపు దిద్దుకున్న కళాత్మకతతో కూడిన




బ్యాడ్జెస్ సమ్మిట్‌కు హాజరయ్యే డెలిగేట్స్ అలంకరించుకోనున్నారు. కరీంనగర్ కళాకారులు తయారు చేసిన బ్యాడ్జీలు జీ20 దేశాల ప్రతినిధుల ఫిలిగ్రీ కళాకారులు వెండితో తయారు చేసిన అశోకచక్రం బ్యాడ్జీలు 200 తయారు చేసి పంపించారు. తెలంగాణ హస్తకళల విభాగం ద్వారా తొలిసారి కరీంనగర్ ఫిలిగ్రీకు అరుదైన గౌరవం దక్కినట్టయ్యింది. ఈ నెల 9,10తేదీలలో జరగుతున్న జీ 20 సమ్మిట్‌కు హాజరయ్యే 20 దేశాల ప్రతినిధులకు కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ బ్యాడ్జెస్ తొడగనున్నారు. దేశంలోనే అరుదైన కళతో తయారు చేసిన కళాత్మకతతో కూడిన కళాఖండాలను ప్రదర్శించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్టాల్‌లను ఏర్పాటు చేసింది. ఇందులో ప్రత్యేక విశేషం ఏమిటంటే కరీంనగర్‌కు చెందిన సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులు అశోక్ స్టాల్ ఏర్పాటు చేసుకునే అవకాశం దక్కడం. ఈ స్టాల్‌లో తయారు చేసిన అద్భుత కళాఖండాలు ప్రదర్శించనున్నారు. దీనివల్ల జీ20 దేశాల్లో భారత్‌లో ఉన్న అత్యంత అరుదైన కళను గుర్తింపు లభించే అవకాశం ఉంది. దీంతో కరీంనగర్‌లోని కళాకారులకు, ప్రజల ఆనందోత్సాహాలకు అవధులు లేవు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం పద్మనగర్‌లోని పారిమిత హెరిటేజ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నయనానంద కరంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వేసిన గోపికలు, చిన్ని కృష్ణుని వేషదారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణను తెచ్చాయి. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల దీక్ష పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**- కాంగ్రెస్ నేత రెగులపాటి రమ్య రావు**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నిరవదిక దీక్ష చేపడుతున్న ఏఎన్ఎంల దీక్షకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేత కేసీఆర్ అన్న కూతురు రెగులపటి రమ్య రావు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రమ్య రావు మాట్లాడుతూ.. 9 రోజులుగా ఏఎన్ఎంలు నిరవధికంగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం ఘోరం అని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన వీరిని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 100 శాతం గ్రాస్ సాలరీ మంజూరీ చేయాలని కోరారు. ఎన్‌హెచ్ఎం డాక్టర్‌ల లాగే వీరిని కూడా ఎలాంటి ఎగ్జాం లేకుండా డాక్టర్‌లాగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు గౌడ్, బిసి సెల్ నగర ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

# పొట్టకూటి కోసం పోలీసన్న

**- పర్మినెంట్ లేని ఉద్యోగాలు వారివి - ప్రమోషన్లు అందుకోని జీవితాలు వీరివి**

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలక భూమి పోషిస్తున్న పోలీసులు కాఖీ యూనిఫాం ధరించి విధులు నిర్వర్తిస్తున్నా వారి వెనక ఉన్న బాధలను పట్టించుకునే వారే లేకుండా పోయారని, నక్సల్స్ ఏరివేతే అయినా అసాంఘీక కార్యకలపాలను కట్టడి చేయడంలో అయిన పోలీసుల పాత్ర అసాధరణమనే చెప్పాలని, స్వచ్ఛంద సేవకులుగా పోలీసు విభాగంగా చేరిన హోంగార్డ్స్ నేడు అన్ని తామై విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నతాధికారి నుండి క్షేత్రస్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరీ వద్ద డ్యూటీలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, సంఘ విద్రోహ శక్తుల కట్టడి, సమాచార సేకరణ, అధికారుల ఇండ్లలో ఊడిగం చేయడం వంటి పనులకు ఉపయోగపడుతున్న హోంగార్డ్స్ వ్యవస్థపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని ప్రజల ముందు ఉపన్యాసాలు ఇచ్చే పోలీసులు మాత్రం తమ విధుల్లో మాత్రం సమానత్వం లేకుండా పోయిందన్న ఆవేదన వ్యక్తమవుతుందని అన్నారు. జోన్ల వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీసు విభాగానికి చెందిన ఒకే బ్యాచ్ పోలీసు అధికారులు పదోన్నతులతో ముందుకు వెళ్తుంటే మరో జోన్‌లో పనిచేస్తున్న పోలీసులు అపాయింట్ అయిన పోస్టుల్లోనే ఏండ్లుగా మగ్గిపోతున్నారని అన్నారు. డిపార్ట్‌మెంట్ టెస్టులు పూర్తయి ఏండ్లు గడుస్తున్న పదోన్నతలు మాత్రం కల్పించడం లేదని, దీంతో పోలీసు యంత్రాంగంలో నైరాశ్యం నెలకొందన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందన్నారు.

# బిజెపికి మృత్యుంజయం రాజీనామా



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త** సీనియర్ రాజకీయవేత్త, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ మాజీ శాసనసభ్యుడు కటుకం మృత్యుంజయం భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి పంపించారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, బీజేపీ అధికారి పార్టీ మధ్య సంబంధాలు నిశితంగా పరిశీలించచిన మీదట, ఇకపై పార్టీలో కొనసాగలేనని నమ్ముతూ బీజేపీ నుండి వైదలుగుతున్నట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు. నాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రోద్భలంతో 2019లో మృత్యుంజయం బీజేపీలో చేరారు. పార్టీలో ఎలాంటి హోదా లభించకున్నప్పటికీ వివిధ ఎన్నికల్లో పార్టీ ఆదేశం మేరకు అభ్యర్థుల విజయం కోసం ఆయన కృషి చేశారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల సందర్భంగా తిరువన్నామలై నియోజకవర్గ ఇన్చార్జిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఖైరతాబంఆద్ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా ఆయన పనిచేశారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కొన్ని డివిజన్లకు ఆయన ఇంచార్జ్‌గా వ్యవహరించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నాగల్ కర్నూల్ నియోజవకర్గ ఇన్చార్జిగా ఆయన పనిచేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా కొన్ని మండలాల ఇన్చార్జిగా ఆయన విధులు నిర్వహించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీని పటిష్ట పరిచిన మృత్యుంజయం ఆ పార్టీకి చెందిన జిల్లా నేతలతో పొత్తు పొసగక, బీజేపీలో చేరారు.

# సదాచారం సమ భావన, లౌకికవాదం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం

**- సమాజంలో కుల వివక్ష నిర్మూలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దేశంలో అన్ని కులాలను, అన్ని మతాలను ఏకం చేస్తూ దేశాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో తోడ్పాటు ఇచ్చిందనే విషయాన్ని నేడు మళ్లీ దేశ ప్రజలకు గుర్తు చేస్తున్నామని డీసీసీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్‌కుమార్ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ద్వారా విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే సనాతన ధర్మానికి మచ్చ తేవాలని ప్రయత్నించే ఏ ఒక్క వ్యక్తిని కూడా వదలకుండా కట్టడి చేసి అవసరమైతే వారిపై చట్టరీత్యా చర్యేలు తీసుకొనైనా సరే సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, జైనలను, ప్రతి ఒక్క మతాన్ని గౌరవించామని, సదాచారం సమభావన, లౌకికవాదం మా యొక్క నినాదమని తెలియజేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత

**- 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**- కరీంనగర్ జిల్లా సహకార అధికారి రామానుజన్ చార్యులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండి ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని కరీంనగర్ జిల్లా సహకార అధికారి రామానుజన్ చార్యులు అన్నారు. స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాలలో శుక్రవారం ఓటు నమోదు కార్యక్రమం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనా కరీంనగర్ జిల్లా సహకార అధికారి రామానుజన్ చార్యులు మాట్లాడుతూ... ఓటు హక్కు నమోదు పైన ఓటు హక్కు ద్వారా జరిగే లాభాలపైన ఓటు వినియోగంపై హక్కు పైన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటు నమోదు చేసుకుని విద్యార్థులకు ఫామ్ సిక్స్ ఫామ్ ఎయిట్ సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రజిని, జూనియర్ అసిస్టెంట్ పర్వేజ్, రాజేందర్, కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి, కళాశాల కరస్పాండెంట్ ముష్కు వీరరాజు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం హరీష్, అంజిబాబు, రమేష్, సాగర్, చంద్రయ్య, తహరా కరుణ, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సంబరాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో భారత్ జోడోయాత్ర తొలి సంవత్సరం పూర్తయిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మొహబ్బత్ కి దుకాణ్ ప్రారంభించి మొహబ్బత్ కా షర్బత్ అందరికి పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సజ్జద్ మొహమ్మద్ మాట్లాడుతూ.... విద్వేషాల నడుమ ప్రేమను పంచే విధంగా రాహుల్ గాంధీ యావత్ దేశం మొత్తం ఏకం చేయడానికి భారత జోడో యాత్రను 4081 కిలోమీటర్లు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నడిచి యావత్ దేశ ప్రజల బాగోగులు తెలుసుకున్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం భారత్ అనే పేరు మార్చి 14వేల కోట్లు వృధా ఖర్చు చేస్తు ప్రజలకు ఎటువంటి ఉపయోగాలు లేకుండా వృధా ఖర్చు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిట్యాల శంకర్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సోషల్



మీడియా కో ఆర్డినేటర్ దౌలత్, ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పర్వేజ్, ప్రభుదాస్, అశోక్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, వెంకటేష్, వంశీ, సమీర్, ఆశ్రఫ్, రవీంద్ర చారి, సాగర్ రావు, చందు, ప్రమోద్, రాము, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంతకాలం మీ కోసమే పనిచేస్తా

**- ప్రతి కార్యకర్త గులాబీ సైనికుడిలా పనిచేయాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:



తన ఊపిరి ఉన్నంత కాలం గులాబీ జెండా మోస్తూ ప్రజలకు వెన్నంటి ఉండి సేవ చేస్తానని, ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పనిచేసి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడానికి పాటుపడాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాల్యాలలో పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... తాను నియోజకవర్గంలో 365 రోజులు ప్రజల మధ్య ఉండి సేవ అందిస్తున్నానని అసెంబ్లీ సమావేశాల్లో తప్ప మిగిలిన కాలం ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ కార్యక్రమాల అమలుకై నియోజకవర్గ అమలుకై పాటుపడుతున్నానని, గతంలో చొప్పదండి నియోజకవర్గం లో గెలిచిన ఎమ్మెల్యేలు, మంత్రులు తాను చేసినంత అభివృద్ధి మరెవరు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వంటి ఎన్నో అద్భుత పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వందేనని, బిజెపి, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వీటిని ఎందుకు అమలు చేయడం లేదని, అక్కడ చేయని వారు ఇక్కడ అభివృద్ధి చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో వచ్చే 60 రోజులు కఠోర దీక్షతో ఎన్నికలలో విజయానికి పాటుపడాలన్నారు.

**- బూత్ ఇంచార్జీల నియామకాలు...**

గ్రామాల వారీగా బూత్ ఇంచార్జీలతో పాటు 100 ఓటర్లకు ఒక ఇంచార్జీని కూడా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే రవి శంకర్ తెలిపారు. ఈ మేరకు పలువురికి బాధ్యతలు అప్పగించారు.

**- బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక...**

మండలంలోని బలవంతపూర్ కు చెందిన తైదల శంకర్ అంబేద్కర్ సంఘం నాయకులు సురేందర్, శంకరయ్య, లింగయ్య, ఇప్పల మల్లయ్య, లక్ష్మిరాజ్యం, మైనార్టీ సంఘం నాయకులు వలి మహ్మద్, తాటిపల్లికి చెందిన వార్డు సభ్యులు అశోక్, లావణ్య, బిఎస్పి అధ్యక్షులు గంగాధర రాజేష్, తక్కలపల్లికి చెందిన వార్డు సభ్యులు గడ్డం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు దస్తగిరితో పాటు పలువురు ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్లు సాగరరావు, మధుసూదన్ రావు, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, ఉప సర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, ఎస్సి సెల్ అధ్యక్షులు తైదల గణేష్, తాటిపాముల రాజేందర్, మల్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన స్మశాన వాటిక

**- దహన సంస్కారాలకు**

**ఇబ్బందిలు ఎదుర్కొన్న బాధిత కుటుంబాలు**

వీణవంక, ప్రభాత వార్త:

స్మశాన వాటిక నీటి మునగడంతో దహన సంస్కారాలకు బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన శువారం మండలంలో కొండపాక గ్రామంలో జరిగింది. వీణవంక మండలంలోని కొండపాక గ్రామ స్మశాన వాటికను మానేరు వాగులో నిర్మించారు. ఇట్టి మానేరు భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన జూగుటి లక్ష్మి, గోదా సమ్మక్క వివిధ కారణాలతో మృతి చెందారు. శుక్రవారం వారి దహన సంస్కారాలకు స్థలం లేక పోవడంతో స్వంత స్థలాల్లో దహన సంస్కారాలకు తీసుకుని వెళ్ళేందుకు బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. స్మశాన వాటిక ను వేరే స్థలంలో నిర్మించాలని కోరుతు న్నారు.



హుజూరాబాద్ వార్త

# నేత్రదానం చేద్దాం... మరొకరి జీవితానికి వెలుగునిద్దాం

**- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ**

జమ్మికుంట, ప్రభాత వార్త:



నేత్రదానం చేద్దాం మరొకరి జీవితానికి వెలుగునిద్దాం అనే సంకల్పంతో సదాశయ ఫౌండేషన్ వారు నేత్రదానం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ శుక్రవారం జమ్మికుంటలో ర్యాలీ తీశారు. జాతీయ నేత్ర వారోత్సవాల్లో భాగంగా సదాశయ ఫౌండేషన్ కన్వీనర్ మచ్చగిరి నరహరి, ప్రముఖ నేత్ర వైద్యులు తిరునహరి సురేష్ బాబు ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మనం బతికి ఉన్నప్పుడే కాకుండా చనిపోయిన తర్వాత కూడా మన నేత్రాలు మరొకరికి చూపునిస్తాయని కాబట్టి నేత్రదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహాలను వారు తొలగించారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహాలను వారు తొలగించారు. నేత్రదానం చేద్దాం మరొకరికి చూపునిద్దాం అనే నినాదంతో జమ్మికుంట పట్టణ పురవీధుల గుండా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు వీరలింగం, ఆయిత యుగేందర్, నిత్య యోగ సాధన కమిటి సభ్యులు చిదురాల శ్రీనివాస్, రామిని శ్రీనివాస్, వంగల రమేష్, రావికంటి రవీందర్, పుల్లూరి శ్రీనివాస్, ఎల్లా దేవాల్ రెడ్డి, మోహనా చారి, పుల్లూరి శ్రీనివాస్, చందనాల ఉపేందర్, పబ్బతి రాజగోపాల్, ఒల్లాల బాపు శెట్టి, రామ్ రెడ్డి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన గుంత

**- పట్టించుకోని అధికారులు**

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రం లోని ఇందిరా చౌక్ వద్ద గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గుంత పడడంతో ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనాలు, భారీ వాహనదారులకు రాత్రి వేళ ఆ గుంత ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికా రులు స్పందించి ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట సుజాత మచయ్య లకనిష్ట కుమార్తె వర్ష శ్రీ వివాహం శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో జరుగగా గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆడబిడ్డ కట్నం కానుకగా 5016 ల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు చింతల రాజయ్య, నేతలు కట్ట శ్రీనివాస్, అడిగొప్పుల వెంకటేష్, విద్యాసాగర్ లు ఉన్నారు.

# సిఎం కెసిఆర్ కార్మికుల సంక్షేమానికి సింగరేణి ద్వారా కార్యక్రమాలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- రూ.60లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంస్థ యాజమాన్యం ద్వారా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలో సుమారు 60లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో 10లక్షల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్, 7వ డివిజన్‌లో రూ.10లక్షల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్, 29వ డివిజన్‌లో రూ.15లక్షల విలువ గల సిసి రోడ్డు పనులు, గంగానగర్‌లో 25లక్షలతో ఇంటెక్ వెల్ ఫిల్టర్ బెడ్ రెన్యూవేషన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేయడమే బిఆర్ఎస్ ప్రధాన ఎజెండా అని ఆయన తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత విషయంలో సింగరేణి సంస్థ శ్రద్ధ తీసుకుంటూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయమని అన్నారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్‌ను కలిసి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి కార్మిక వాడలను అభివృద్ధి చేయాలనికోరగా, డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులతో మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. నియోజక వర్గ పరిధిలో ప్రజల అవసరాలను తీరుస్తూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఇంకా ఏమైనా చేయాల్సిన పనులు ఉన్నట్లయితే త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చందర్ జిఎంను కోరారు. కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అబిషేక్ రావు, కార్పొరేటర్లు బొడ్డు రజిత రవీందర్, వేగోలపు రమాదేవి శ్రీనివాస్, ఇంజపురి పులేందర్, దొంత శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, కల్వచర్ల కృష్ణవేని, కో ఆప్సన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, టిబిజికెఎస్ నాయకులు తదితరులున్నారు.

# వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకేసారి చెల్లించాలి

**- జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి నిరాహార దీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు పదకొండవ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకేసారి సెప్టెంబర్‌లో చెల్లించాలని, లాభాల్లో 35శాతం వాటా ఇవ్వాలని, అధికారులకు అలవెన్సులపై ఆదాయపు పన్ను చెల్లించిన విధంగా కార్మికులకు కూడా యాజమాన్యమే చెల్లించాలని తదితర డిమాండ్లతో శుక్రవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలోసింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఒక రోజు నిరాహార దీక్షను శుక్రవారం నిర్వహించారు. ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, సీనియర్ నాయకులు వేల్పుల నారాయణలు దీక్షల్లో కూర్చున్న వారికి దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికులకు న్యాయం ఇవ్వాల్సిన పదకొండవ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఇవ్వలేదని వారు ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం కంపెనీ లాభాల్లో ఉన్నదని భారీ ప్రకటనలు ఇస్తుందని, కానీ కార్మికులకు ఏరియర్స్ చెల్లించచడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్యం చేయకుండా కార్మికులకు ఒకేసారి సెప్టెంబర్‌లో ఏరియర్స్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాగా గోదావరిఖనిలో జరుగు తున్న నిరాహార దీక్షలను యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ సందర్శించి, శిబిరంలో ఉన్న నాయకులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికులకు ఏరియర్స్ చెల్లించకుండా ద్రోహం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా యజామన్యాం స్పందించి కార్మికులకు సెప్టెంబర్‌లో ఏరియర్స్ చెల్లించాలని, లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. దీక్షలో కూర్చున్న వారిలో నాయకులు కె.స్వామి, ఆరెల్లి పోషం, మాదన మహేష , సంకె అశోక్, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, మిట్ట శంకర్, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, సయ్యద్‌సోహెల్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేంద్ర కుమార్, జి.ప్రభుదాస్, మోదుగుల సంపత్, బండి మల్లేష్, తాని రాజబాబు, ఉప్పులేటి తిరుపతి తదితరులున్నారు.

# ఉదయ్ నగర్‌లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

**- ఇంటింటికి మక్కాన్‌సింగ్**

**- ఘనంగా హాత్ సే హాత్ జోడో యాత్ర**

**- రాజన్నను ఆదర్శిస్తున్న పట్టణ ప్రజలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రజల కష్టాలను పంచుకుంటూ, పేద ప్రజలతో మమేకమై సాగుతున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - రాజ్‌ఠాకూర్ పాదయాత్ర.. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం 7వ డివిజన్ ఉదయ్ నగర్‌లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - ఇంటింటికి రాజ్‌ఠాకూర్ అనే నినాదంతో కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు అందిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజలకు భరోసా కల్పించారు. పట్టణంలోని 7వ డివిజన్ ఉదయ్ నగర్‌లో శుక్రవారం నాడు హాత్ సే హాత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి రాజన్న తిరిగి ప్రతీ ఒక్కరిని కలిశారు. ప్రజలంతా ఈ సందర్భంగా రాజన్నను అప్యాయంగా పలకరించి, ఈ సారి తప్పకుండా తమ మద్ధతు ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. భావి భారత ప్రధాని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు తెలంగాణలో టిపిసిసి ఆదేశాలతో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న తెలిపారు. ఈ యాత్ర చైర్మన్ కార్పొరేటర్ ముస్తాఫా, 7వ డివిజన్ అధ్యక్షులు కంకణాల రాజు ఆధ్వర్యంలో జరిగింది. మక్కాన్‌సింగ్ వెంట యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీముద్దీన్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్, మహిళా అధ్యక్షురాలు బాదం వసంత పాల్గొన్నారు. ప్రతీ గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ, రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, పేద ప్రజలకు ఇళ్లు నిర్మించడానికి 5లక్షలు, రేషన్ షాపులో 9 రకాల నిత్యవసర వస్తువులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు 4వేల రూపాయల పెన్షన్, ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షల వరకు వర్తింపు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడికి నిరసన

**-ఎబివిపి దిష్టిబొమ్మ దహనం**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివేక నంద విగ్రహ కూడలిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎబివిపి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ మాట్లాడుతూ సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి నాయకులు దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అందుకు నిరసన తెలిపి ఎబివిపి దిష్టిబొమ్మ దహనం చేశామని, ఇలాంటి చర్యలు పునరావృతం ఐతే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త



## నేడు బిఇసి అత్యవసర సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నేడు మందమర్రి సిఇఆర్ క్లబ్‌లో బిఇసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంలో పని చేస్తున్న నాయకులకు అధ్యక్షులు ఎ.భాస్కర్ రావు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల రావు ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ కమిటీ, ఏరియా కమిటీ ఎన్నికలపై చర్చించడం, 11 ఏరియాలలో గిరిజన ఉద్యోగులు వారి సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, సెంట్రల్ కమిటీ సభ్యులు, 11 ఏరియాలలో ఉన్న అధ్యక్షులు, కార్యదర్శులు మాత్రమే ఈ సమావేశానికి హాజరు కావాలని, చీఫ్ లైజన్ ఆఫీసర్, 11 ఏరియా లైజన్ ఆఫీసర్స్ కూడా ఈ మీటింగ్ హాజరు కావాలని వారు కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జి చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు ప్రజ్వల, ఖతిజ, అంగన్‌శాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, సిఏ కవిత తదితరులున్నారు.

## 11వ వేతన బకాయిలు చెల్లించే తేదీని యాజమాన్యం ప్రకటించాలి

**-టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



11వ వేతన ఒప్పందానికి సంబంధించి 23 నెలల బ్యాక్ వేజేస్ సెప్టెంబర్ నెల జీతంతో చెల్లించాలని కోల్ ఇండియా యాజమాన్యం అనుబంధ కంపెనీలకు సర్క్యూలర్ విడుదల చేసిందని, సర్క్యూలర్ విడుదలై నెల రోజులు అవుతున సింగరేణిలో ఇప్పటి వరకు అమలు చేయలేదని, దీన్ని వెంటనే అమలు చేయాలని, 11వ వేతన బకాయిలు చెల్లించే తేదీని యాజమాన్యం ప్రకటించాలని టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. గోదావరిఖని గాంధీ నగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సంఘం ఆర్జీ 1 డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత కాలయాపన అయోమయంను సింగరేణి ఖండించలేదని, ఇప్పటికైనా యాజమాన్యం ఒక తేదీని ప్రకటించి, వెంటనే 23 నెలల బకాయిలను ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఈ.నరేష్, ఎం.దుర్గయ్య, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ఎంసి బాబు, ఐ.సాంబయ్య, ఎ.చంద్రయ్య, చింతల శేఖర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో అభివృద్ధి

**-అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ**

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**



చొప్పదండి ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి మాట్లాడారు. ప్రజలు ఈ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీపై సంతకం చేస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అభివృద్ధి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదువందల రూపాయలకే సిలెండర్, ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ పెంపు, అంబేద్కర్ అభయహస్తం క్రింద ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం, నిరుపేదలకు ఇందిరమ్మా గృహపథకం క్రింద ఐదులక్షలు, దళిత గిరిజనులకు ఆరు లక్షలు చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, నాయకులు పెరుమండ్ల రవి, కొట్టె అశోక్, ముద్దసాని రంగన్న, పెరు మండ్ల శేఖర్, వెల్మ తిరుపతి రెడ్డి, మావురం రాములు, మిట్టపల్లి మన్మోహన్‌రెడ్డి, ఒరుగల రమేష్, ఈర్ల స్వామి, బూస భీమయ్య, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, సింగసాని ఓదయ్య, కుకట్ల రాజేష్, జక్కుల అనిల్‌కుమార్, కొలపురి శ్రీకాంత్, ఎల్లాల సంతోష్‌రెడ్డి, కూనమల్ల రాజశేఖర్, జాడి రాజు, కొత్తూరి మహేష్, కళ్యాణపు శ్రీనివాస్, నల్లాల అఖిల్, వెల్మక్రిష్ణారెడ్డి, కొత్తూరి అజయ్, బండారి రాజేష్, గడమల్ల గంగారాం, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఆయుర్వేదంపై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ఆయుర్వేదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయుర్వేద వైద్యులు ప్రేమ్‌సాగర్‌మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం అనేది మన భారతదేశంలో పురాతన కాలం నుండి అవలంబించడం జరిగిందని అన్నారు. సీజనల్ వ్యాదులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సబితా రాణి, కళాశాల అధ్యాపకులు కనుకయ్య, లక్ష్మణ్‌కుమార్, పలువురు అద్యపక బృందం పాల్గొన్నారు.

## బాలమృతంలో అనేక పోషకాహారాలు

**- సూపర్‌వైజర్ రమాదేవి**

చొప్పదండి ప్రభాతవార్త:



అంగన్‌వాడి సెంటర్‌లలో అందించే బాలమృతంలో అనేక పోషకాహారాలు ఉంటాయని దానివల్ల ఎదుగుదల ఉంటుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అంగన్‌వాడి సెంటర్ 3లో పోషణమాసం సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పిల్లలు, గర్భవతులు అంగన్‌వాడిలో లభించే పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయిని గొలిపల్లి లలిత, ఆయా సంబోజి లక్ష్మి, పలువురు పిల్లల తల్లిదండ్రులు గర్భవతులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రతిజ్ఞ చేయించారు.

## సింగిల్ విండో చైర్మెన్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి సింగిల్ విండో ను భారతదేశంలో అగ్రస్థానంలో నిలిపినందుకు సింగిల్‌విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డిలను బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముద్దం కుమార్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేని రాజశేఖర్‌గౌడ్, మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రమేష్, గుమ్లాపూర్ వార్డు సభ్యులు దాసరి రాజయ్య, నాయకులు పంజాల రవితేజ, కర్ర సందీప్, మహేందర్, రమణారెడ్డి, బత్తుల వెంకటయ్య, లక్ష్మణ్, శేఖర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్‌నగర్‌కు బస్టాండ్ నుండి దారి కల్పించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ నుండి గణేష్‌నగర్‌కు దారి కల్పించాలని 10వ వార్డు పట్టణ ప్రజలు మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. గత 50 సంవత్సరాల నుండి బస్టాండ్ నుండి గణేష్‌నగర్‌కు దారి ఉందని ఆర్టీసి వారు అడ్డుగా గోడ నిర్మించి దారిని మూసివేసారని తెలిపారు. దీనివల్ల గణేష్‌నగర్ వాసులు చాలా ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని అన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న భాగ్యలక్ష్మి అనే ఉపాధ్యాయురాలు నాగార్జున యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (ఫిజిక్స్)లో గోల్డ్ మెడల్ సాధించగా, ఉపాధ్యాయురాలిని శుక్రవారం గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భాగ్యలక్ష్మి అనే ఉపాధ్యాయురాలు నాగార్జున యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలతోపాటు గ్రామానికి మంచి పేరు తెచ్చారని అన్నారు. అలాగే పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు సత్య ప్రవీణ్ కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ 42 వ్యవస్థాపక కార్యక్రమంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, అమృత లాల్, పంచాయతీ కార్యదర్శి రమేష్, విద్య కమిటీ అధ్యక్షులు అంబాల దాసు, విశ్వత శ్రీనివాస్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, సిహెచ్ కవిత, ఆశా కార్యకర్త రమణ, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన 14వ విడత మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనికి ప్రజా వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 రోజుల నుండి మండలంలో అన్ని గ్రామాలలో సామాజిక తనికీలు చేశారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత రెడ్డి, అదనపు జిల్లా గ్రామీణ అధికారి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎంపిడిఓ స్వరూప, విజిలెన్సి, సర్పంచ్, పంచాయితి కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ రంగయ్యపల్లెకి చెందిన కారుకూరి రాజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 23వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. జడ్పి చైర్మన్ ఆదేశాలతో ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి శుక్రవారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కారుకూరి సతీష్, కార్యకర్తలు తిప్పరి రవి, సోమిశెట్టి శ్రీధర్, కొక్కు రాజేశం తదితరులున్నారు.

## ఈనెల 12 నుండి కనగర్తిలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు సెప్టెంబర్ 12, 13, 14 తేదిలలో జడ్‌పిహెచ్ఎస్ కనగర్తి పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతాయని ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండల విద్యాధికారి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... ఈనెల 12న బాలికలకు, 13న బాలురకు కోకో, కబడ్డి, వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించబడునని, 14న బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించబడునని, పాల్గొనే జట్ల వివరములను 11న ప్రణయ్(పిఈటి) 9618336976, జె. విష్ణు (పిఈటి) 8555929662 వివరాలు వెల్లడిస్తామని, వారిని సంప్రదించాలని తెలిపారు.

# మహిళలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన పట్టణ మహిళా అధ్యక్షురాలు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని వివిధ వార్డులలోని మహిళలను పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. చింతకింది లత, పిట్టల అంజలి, లింగంపెల్లి జ్యోతి, గెంట్యాల ఉమారాణి, నరాల రజిత, బూతుకుంట్ల సునీత, సుమలతలను తమ తమ నివాసల్లోకి వెళ్లి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి మహిళా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినట్లు తోట లహరి తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆది శ్రీనివాస్ గెలుపుకోసం మనమందరం పట్టణ మహిళలందరినీ కలుపుకొని కాంగ్రెస్ గెలుపుకోసం కృషిచేయాలన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పావలా వడ్డీ రుణాలు వచ్చేవని, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పథకం, పిల్లలకు ఫీజు రీయంబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు వచ్చేవని, 108 అంబులెన్స్‌లాంటి మరెన్నో గొప్ప గొప్ప పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. రానున్న రోజుల్లో మహిళలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి ఎప్పుడూ



ప్రజాక్షేత్రంలో మనకు అందుబాటులో ఉండే ఆది శ్రీనివాస్‌ను గెలిపించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనతరం వారందరికీ తోట లహరి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆడబిడ్డ పెళ్లికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ చేయూత...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ(టెక్స్‌టైల్ పార్క్)కు చెందిన వెంగల రూప-శ్రీనివాస్ గార్ల కూతురు రేఖ వివాహానికి తనవంతు సాయంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మట్టెలు, గాజులు, పట్టు చీర అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా లగిశెట్టి శ్రీనివాస్‌కు వధువు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిరాం, గ్రామ యువ నాయకులు గడ్డం మధుకర్(చోటు), చిలుక రఘు, జక్కని రమేష్, కల్యాడపు కుమార్,



గంగం ప్రశాంత్, మంచికట్ల ప్రసాద్, చిలగని నరేష్, వేముల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య 5 వేల రూపాయలు ఆర్థికసాయం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య 5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా కోడి అంతయ్య మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహ నిర్మాణంలో తనవంతు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విగ్రహ నిర్మాణానికి సాయం అందించిన అంతయ్యకు రజక సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఎంపిటిసి కరికవేని కుంటయ్య, బిఆర్‌ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కురుమ రాజయ్య ఉన్నారు.

# పరామర్శ...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేణికింది అశోక్ తండ్రి రేణికింది విఠల్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మహేష్, శ్రీధర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# రాజన్న ఆలయంలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం పూజలు

**వేములవాడ ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వరలక్ష్మి శుక్రవారం కావడం తో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయం లో స్థానాచార్యులు అప్పాల బీమశంకర శర్మ ఆద్వర్యంలో అర్చకులు వరలక్ష్మిశుక్రవారం పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు మహాలక్ష్మి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, కుంకుమ పూజలు చేసుకున్నారు.



# హాథ్ సే హాథ్ జోడో యాత్రలో గడప గడపకు విజయ రమణారావు



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో ఓదెల గ్రామంలో పాదయాత్ర చేసిన టిపిసిసి ఉప అధ్యక్షులు పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రజల కష్టాలను తెలుసుకుంటూ బిఆర్‌ఎస్, బిజెపి ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరీని ఖండిస్తూ, పేద ప్రజలతో మమేకమై సాగుతున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్ఞన్న పాదయాత్ర. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ... ఓదెల లో పాదయాత్ర ప్రతి గడపకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి రాకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి అభివృద్ధి చేసే విషయంలో లేదు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి 6 లక్షలు పేదల ప్రజలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, రూ. 500 లకే వంట గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, రూ. 400 పెన్షన్ పథకాలను మంజూరు చేసి పేద ప్రజలందరిని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేం సాగర్ రెడ్డి, చీకట్ల మొండయ్య, పిట్టల రవి కుమార్, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, చింతం కుమారస్వామి, బోడకుంట రాజన్న, మాజీ ఉప సర్పంచ్ అప్పని కుమార్, గడిగొప్పల సంతోష్, నాగపురి రవి, అంబాల కొమురయ్య, సంపత్, గోసిక రాజేశం, మీనుగు సంతోష్, చొప్పరి రాజయ్య, ఆళ్ళ సుమన్ రెడ్డి, కంకణాల భాస్కర్ రెడ్డి, వినయ్, మద్దెల గట్టు యాదవ్, మహేందర్ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ ప్రభాతవార్త:**



దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. శ్రావణమాసం మూడవ శుక్రవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. పవిత్ర ధర్మగుండంవద్ద షవర్ల కింద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు నిలువెత్తుబంగారం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. దర్మదర్శనంలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకుని తరించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సరస్వతి దేవి ఆలయంలో మహిళల కుంకుమ పూజలు

మంథని - ప్రభాతవార్త

శ్రావణమాసంలో చివరి శు క్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాయం ప్రాంగణంలోని సరస్వతి దేవాలయంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. శ్రావణమాసంలోని ప్రతి శు క్రవారం రోజున మహిళలు కుంకుమ పూజలు నిర్వహిస్తుండగా చివరి శుక్రవారరం కావటంతో పట్టణంలోని అనేక మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజలను వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన సూరయ్యపల్లి గ్రామస్థులు

మంథని - ప్రభాతవార్త

మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు శుక్రవారం జడ్పీ చైర్మన్ సమక్షలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ద్వార జరుగుతున్న అభివృద్ధి పనుల చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మాజీ ఎంపిటిసి భీముని



వెంకటస్వామితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆసియా ఖండంలోని నెంబర్‌వన్ ఎల్ఐసి సంస్థ

**ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి**

**దేశంలో రూ.19,543 కోట్ల వ్యాపారం**

**ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్‌వి.ప్రసాద్‌రావు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి అని,అలాగే ఆసియా ఖండంలోనే నెంబర్ వన్ ఎల్ఐసి సంస్థగా సేవలు అందిస్తుందని ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్‌వి.ప్రసాద్‌రావు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) కార్యాలయంలో స్వర్ణోత్స వ సంబరాలు ఘనంగా జరిగాయి.జగిత్యాల పట్టణంలో ఎల్ఐసి సంస్థ ఏర్పడి నేటికి 50 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ముగింపు ఉత్స వాలు కన్నుల పండువగా నిర్వహించారు.ఈ ఉత్స వాలకు ముఖ్య అతిథిగా సీనియర్ డివిజన్ మేనేజర్ (కరీంనగర్)ఎస్వీ.ప్రసాద్‌రావు,విశిష్ట అతిథిగా మార్కెటింగ్ మేనేజర్ ఎమ్‌ఆర్‌కె శ్రీనివాస్‌లు హాజరయ్యారు.విశేష సేవలు అందించిన జగిత్యాల ఎల్ఐసి శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ,ధర్మపురి శాఖ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్‌సాగర్ రెడ్డి,లతోపాటు వికాసాధికారులు,సిబ్బంది,ఏజెంట్‌లు,వీరు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్‌వి.ప్రసాద్‌రావు మాట్లాడుతూ జీవితాభీమా సంస్థ ప్రభుత్వ అగ్రగామి సంస్థ అని గత 20 ఏండ్లుగా ఎన్నో ప్రయివేట్ సంస్థలు మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ పాలసీలో 70 శాతం




ప్రీమియం సేకరణలో 70 శాతంతో పాటు 60 శాతం మార్కెట్ షేర్ కలిగివున్న గొప్ప సంస్థ ఎల్ఐసి అని అన్నారు.ఆసియా ఖండంలోని నెంబర్‌వన్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి మొదటి స్థానంలో ఉన్నదని క్లెయిమ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయడం పాలసీ హోల్డర్లకు ఇబ్బందులు కలగకుండా మా ఏజెంట్లు ప్రత్యేక సేవలు అందించడంతో ఉద్యోగులు భద్రతతో పనిచేయడంతోనే ఎల్ఐసి ముందజంలో నడుస్తుందన్నారు.అనంతరం రిటైర్ సిబ్బంది,ఏజెంట్లు,పాలసీదారులతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు.అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ సత్యనారాయణరావు,వందన,సమర్పణతో కార్యక్రమం ముగియగా ఏజెంట్లు,సిబ్బంది భారీగా పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ సంఘ భవనాలకు రూ.10 లక్షలు

**ప్రొసిడింగ్ అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల నాయి బ్రాహ్మణ సంఘ భవనానికి రూ.5 లక్షలు,మల్లన్నపేట గ్రామ నాయి బ్రాహ్మణ సంఘ భవనానికి రూ.5 లక్షలు విలువ గల ప్రొసిడింగ్ కాపీలను శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయా సంఘ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ రామ్‌మోహన్‌కు సీనియర్ సిటిజన్స్ సన్మానం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ తహశీల్దార్‌గా సి.రామ్‌మోహన్ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,మండల,ప ట్టణ ప్రతినిధులు స్వాగతించి ఘనంగా సన్మానించారు .వయో ధికుల చట్టం పుస్తకాలను తహశీల్దార్‌కు బహుకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సీనియర్ సిట ిజన్స్ అయిన తల్లిదండ్రులను వేధించే వారు శిక్షార్హులేనన్నారు.వయోవ ృద్ధులకు సీనియర్ సిటిజన్స్ అందిస్తున్న సేవల్ని అభినం దించా రు.ఈ కార్యక్రమంలో సీనియర్‌సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జగిత్యాల పట్టణ అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది పోతాంశెట్టి సతీష్‌రాజ్,తదితరులు పాల్గొన్నారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని - ప్రభాతవార్త

మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మత్తుల్లో భాగంగా నేడు శనివారం మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని ట్రాన్స్ కో ఎఇ మల్లయ్య, అడిషనల్ అసి స్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మత్తుల నేపథ్యంలో ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు అదేవిదంగా ఎక్లాస్‌పూర్, బిట్టుపల్లి, గోపాల్‌పూర్, వెంకటాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మత్తు దృష్ట్య 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విదు ్యత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగ దారులు సహకరించాలని వారు కోరారు.

# మంథనిలో ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం

మంథని - ప్రభాతవార్త



సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన తమిళనాడు మంత్రి ఉదయినిధి స్టాలిన్ దిష్టిబొమ్మను శుక్రవారం మంథని పట్టణంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన దర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన స్టాలిన్‌పైన కేంద్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సనాతనధర్మ ప్రచార రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌గుప్త, రాష్ట్ర కార్యదర్శి రాజమౌళిగౌడ్, డిగంబర , చిలువేరి సతీష్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు సర్పంచ్ కదిరే శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గ్రామంలోని షేక్ రషీద్‌కు రూ. 16 వేలు, కూస దేవయ్యకు రూ.31 వేల చెక్కులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితులకు మెరుగైనా వైద్య సేలందించేందు, ప్రస్తుతం అందిజేసిన ఆర్థిక సాయంతో బాధితులు మెరుగైనా వైద్యం పొందుతున్నారని అన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్,తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్ పారెళ్ల రాజులు ఉన్నారు.


# వాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని భీష్మనగర్‌కు చెందిన కొండ్ర విద్యాసాగర్ (44) ఈనెల 4న జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లి వాగులో చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతు కాగా గ్రామ శివారులోని మొండి కట్ట వద్ద వాగులో మృతదేహం శుక్రవారం లభ్యమైంది.మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉండటంతో పోలీసులు సంఘటన స్థలం లోనే పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# దద్దరిల్లిన జూలపల్లి

- డబల్ బెడ్ రూం ల మంజూరు కోసం విజ్జన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- గత 9 ఏళ్లుగా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వము హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకోసం ఎదురుచూసిఒన లబ్ధిదారుల ఆశలు ఫలించలేదు
- ఈ బిఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ గత ఎన్నికల హామీలలో డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేశారు





జూలపల్లి,ప్రభాతవార్త : శుక్రవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక వారు పడుతున్న ఇబ్బందులు చూసి జూలపల్లి మండలంలోని ప్రతి ఒక్క ఊరు నుండి ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరమో వారిని గుర్తించి 800 పైగా దరఖాస్తుదారులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంఆర్వో కార్యాలయం వద్ద డబుల్ బెడ్రూమ్ అర్హులతో కలిసి ధర్నా చేసి అనంతరం మండలంలోని 800 పై చిలుకు దరఖాస్తులను ఎంఆర్ఓ కి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇళ్లు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని,దళిత గిరజనులకు రూ.6 లక్షలతో పాటు ఇంటి నిర్మాణానికి స్థలం అందిస్తామని విజ్జన్న ప్రజలందిరికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య,అంతటి అన్నయ్యగౌడ్,జడ్పిటిసి మినుపాల ప్రకాష్‌రావు,దన్నయక దామోదర్ రావు,సయ్యద్ మస్రత్,ఎండి సర్వర్,సిరికొండ కొమురయ్య,మెతుకు కాంతయ్య,కొమ్ము పోచాలు,బండి స్వామి,బోట్ల వెంకటేష్, కందుకూరు అంజయ్య, ఆరె సంతోష్,సామ రాజేశ్వర్‌రెడ్డి, నూగిల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,డబుల్ బెడ్ రూమ్‌ల దరఖాస్తుదారులు, మహిళలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**రుద్రంగి, ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం గ్రామశాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.... మరోమూడు మాసాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త కీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రతి గడపగడపకు చేరే విధంగా కంకణ బద్ధులై కష్టపడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్‌సి డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, నిరుద్యోగ యువత డిక్లరేషన్ తో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఇల్లు లేని వారికి ఐదు లక్షల గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం, రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీలను ప్రజలకు వివరించాలని అన్నారు. తాను ఎన్నికల్లో గత నాలుగు సార్లు ఓటమి పాలైనప్పటికి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని ఎన్నికలకు ముందు ఈ ప్రాంతానికి వచ్చి ఓట్లు అడిగే నాయకులను ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కొత్త పాత కార్యకర్తలు సమనయంతో పనిచేయాలని అందరిని కలుపుకుపోతే ప్రజల్లోకి వెళ్ళాలని కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, వార్డు సభ్యులు గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, నాయకులు పల్లి గంగాధర్, గందం మనోజ్, లావుడియా గణేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### -పోషణ అభియాన్‌లో గర్భిణీలకు శ్రీమంతం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచ్ ఎడబోయిన రాజు అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి, చిన్నారుకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీ, బాలంతలు పోషకాహారం విలువలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సర్పంచ్ ఈ సందర్భంగా చీరలు అందించారు. పోషణ అభియాన్‌పై సూపర్‌వైజర్ అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ద్యానబోయిన రాజేందర్, అంగన్‌వాడి టీచర్లు పద్మ, అంజలి, ఎఎన్ఎం హేమలత, ఆశావర్కర్లు, రజిత, శారదలతో పాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

## బాధిత కుటుంభానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని బతికపల్లి గ్రామ మాజీ ఎంపిటీసీ సభ్యులు ఎలగొండ క్రిష్ణహరి తండ్రి హన్మంతు ఆనారోగ్యంతో శుక్రవారం ఉదయకాలం మరణించాడు. క్రిష్ణహరి కుటుంభాన్ని పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్‌కుమార్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానూభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, నాయకులు దేవేంధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తౌటు గంగాధర్, పెయ్యాల రాజు, ఇప్ప మహిపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, గర్వంధ సతీష్ గౌడ్, శ్రీనివాస్, లచ్చగౌడ్, అంజయ్య తదితరులు ఉన్నారు.



# సెప్టెంబర్ 19 నాటికి ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణ

కమాన్‌పూర్-ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలవైనది కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ మోహన్ రెడ్డి అన్నారు.కమాన్‌పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా 01.10.23 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కమాన్‌పూర్ తహశీల్దార్ మోహన్ రెడ్డి బూత్ స్తాయి అధికారులను,మండల గ్రామైక్య సంఘాలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి,ఎంపిడిఓ విజయ్ కుమార్,ఐకేపి ఏపిఎం శైలజ శాంతి,ఎంపిఓ శేషయ్య సూరి,బూత్ స్థాయి అధికారులు,విఓఏ లు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## బీజేపీకి రాజినామా చేసిన మాజీ ఎమ్మెల్యే కటకం

గంభీరావుపేట, ప్రభాతవార్త: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజన్న సిరిసిల్ల బీజేపీ పార్టీకి భారి షాక్ తగిలింది. సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం శుక్రవారం బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. రాజినామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి పంపించారు. 2019 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అధ్వర్యంలో పార్టీలో చేరగా తనకు సముచిత స్థానం కల్పించి బాధ్యతలు అప్పగించారని, అట్టి బాధ్యతలను పూర్తిస్థాయిలో నేరవేర్చినట్లు లేఖలో పేర్కొన్నారు. కొన్ని అనివార్య కారణాలవలన పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని దీనిని అమోదించవల్సిందిగా లేఖలో రాష్ట్ర అధ్యక్షులను కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ ముందు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక రోజు, రోజుకీ నిత్యవసర సరుకలు ధరలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ గల్లీలో పోట్లాడుకుంటూ, ఢిల్లీలో ములాఖత్ అవుతున్నారని, ఈ రెండు పార్టీలు ఒకేతాను ముఖ్కలను అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, అవకాశవాద బిఆర్ఎస్‌ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, గీట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎడ్ల రమేష్, నాయకులు తిప్పారపు సురేష్, నగర కమిటీ సభ్యులు జి.తిరుపతి, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, కొంపెల్లి సాగర్, జి.రవీందర్‌నాయక్, నాయకులు రాయికంటి శ్రీనివాస్, కండె రాజు, బోడ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రీషన్ ముగింపు వారోత్సవాలు

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ పోషకాహార వారోత్సవ వేడుకలను అల్ఫోర్స్ న్యూట్రీవిబిన్ 2023 పేరిట ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలు జరుగుతాయని, శుక్రవారం ముగింపు వేడుకలకు కళాశాల చైర్మన్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, డాక్టర్ జిమదన్ మోహన్, బయోటెక్నాలజీ, హెచ్ఓడి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేందుకు పాటించాల్సిన విషయాలను నేర్పించేందుకు వారి విద్యార్థినుల ద్వారా వివిధ ప్రదర్శనలను, కార్యక్రమాలను, అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించామని తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ జి.మదన్‌మోహన్ మైండ్‌ఫుల్ డైట్ అనే అంశం మీద ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలలో ప్రిన్సిపాలల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.సాయిప్రియ, కే.ఐశ్వర్యతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.



# ఓటర్ జాబితాలో డబుల్ ఎంట్రీలపై త్వరగా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**




**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓటరు జాబితాలో నమోదైన డబుల్ ఎంట్రీలపై త్వరగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులతో ఓటరు జాబితాలోని డబుల్ ఎంట్రీలపై తీసుకునే చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని క్లస్టర్ల వారిగా ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రీలను గుర్తించి రిమార్క్‌లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను బిఎల్ఓలకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొందించి అందజేయాల్సిందిగా సూచించారు. ఒకే వ్యక్తి రెండు అంతకు మంచి వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైనట్లుగా ఉన్నట్లయితే అందులో ఓటరు నిర్ణయం మేరకు ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉంచి మిగిలిన స్థానాల నుండి తొలగించాలని సూచించారు. ఈ ప్రక్రియ ఆదివారం సాయంత్రానికి పూర్తికావాలని ఆదేశించారు. ఇటీవల జారీచేసిన ఎస్ఎస్ఆర్‌లో గుర్తించిన బదిలి, మార్పులు సక్రమంగా జరుగుచుతున్నాయ అని పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కే.మహేశ్వర్, రాజు, ఇంచార్జి డిఆర్ఓ పవన్‌కుమార్, తహసిల్దార్‌లు, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై డిసిపి వైభవ్ గైక్వాడ్‌తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షునిగా, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ కన్వీనర్‌గా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటినుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గంజాయి సాగు రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన




కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు మధుమోహన్, హనుమ నాయక్, ఎసిపి మహేష్, సిఐ శ్రీనివాస రావు, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎవో శ్రీనివాస్, కలెక్టర్ సి సెక్షన్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తనిఖీ చేశారు. నెల వారి తనిఖీల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం దగ్గర గల ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పెద్దపల్లి తహశీల్దార్‌బండి ప్రకాష్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, టెక్నికల్ సిబ్బంది తదితరులున్నారు.



# మన ఊరు-మన బడి పనులు త్వరగతిన పూర్తి చేయాలి

**- పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి - అదనపు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**





**కోనరావుపేట,ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి పనులను త్వరగతిన పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని మన ఊరు మన బడిలో చేపట్టిన నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పురస్కరించుకోని వాడ వాడలా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తి గత శుభ్రతను పాటించేలా అవగహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు కోసం చేసిన పలు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పనులను పర్యవేక్షించాల్సి న ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. పనులు పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాడు. పనులు పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు, డీఈవో రమేష్, ఎంపీవో రాజులు ఉన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా సంసిద్ధంగా ఉండాలి

**- రాజన్న జోన్ డిఐజి కె.రమేష్‌నాయుడు**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్నికలు ఎప్పుడు వచ్చిన జిల్లా యంత్రాంగం సంసిద్ధతో ఉండాలని రాజన్న జోన్ డిఐజి కే.రమేష్‌నాయుడు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రాబేయే ఎన్నికల దృష్ట్యా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గల 5 నియోజకవర్గాల(కరీంనగర్, చొప్పదండి, మానకొండూరు, హుస్నాబాద్, హుజురబాద్)కు చెందిన పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు, నోడల్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సిపిలతో కలిసి రాజన్న జోన్ డిఐజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారులు పూర్తి సంసిద్ధులై ఉండాలన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల నియమావళి అందుబాటులోకి వస్తుందని, అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో గల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి అధికారి తనకు కేటాయించబడిన విధుల పట్ల ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత కాలం అప్రమత్తతో ఉంటూ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ.. ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే గతంలో జరిగిన రెండు ఎన్నికల ఆధారంగా వొలటైల్ మ్యాప్‌ని రూపొందించి ఏఈఓ స్థాయి, సంబంధిత పోలీస్ అధికారులకు అందుబాటులో ఉంచుతామని, దాని ఆధారంగా పోలింగ్ స్టేషన్స్ రూట్, పోలింగ్ బూత్‌ల వద్ద కనీస సౌకర్యాల ఏర్పాటు, గతంలో ఎన్నికల సమయంలో గొడవలకు కారణమైన వ్యక్తుల గుర్తించి వారిని సంబంధిత అధికారులు ముందు బైండ్ ఓర్ చేయడం తదితర అంశాలపై సూచనలు చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు, జిల్లా వైద్యాధికారి లలితదేవి, అడిషనల్ డిసిపిలు సి.రాజు(పరిపాలన), ఎ.లక్ష్మి నారాయణ(శాంతి భద్రతలు), ఆర్డిఓ కె.మహేశ్వర్, ఎసిపిలు నరేందర్, కరుణాకర్‌రావు, జీవన్‌రెడ్డి, సర్వర్, మాధవి, విజయకుమార్, ప్రతాప్, హరిశంకర్(లీగల్ అడ్వైసర్) అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తాతాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షను పకబ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించే టెట్ పరీక్షలను పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు అదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ చాంబర్‌లో టెట్ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. ఈ నెల 15 న ఉదయం 9030 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు రెండవ పేపర్ 2.30 గంటల నుండి సాయత్రం 5గంటల వరకు నిర్వహించడం జరిగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి పేపర్ 3378 మంది, రెండవ పేపర్‌కు 2937 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు 15 సెంటర్లు, సెకండ్ పెపర్ కొరకు 14 సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్స్ పరికారలు సెల్ పోన్లు తీసుకరావద్దని సూచించారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతలలో 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సెస్ అధికారులను అదేశించారు. సిసి కెమెరాల నిఘా లోనే పేపర్లు తెరవాల్సి ఉంటుందన్నారు. ఆర్టీసి అధికారులు పరీక్ష సమయాలను అనుసరించి ఆర్టీసి బస్సులను సరిపడా నడపాలన్నారు. మున్సిపల్ అధికారులు పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాల సమకూర్చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్, అజీమ్, సెస్ ఎండి సూర్యచంద్ర రావు, జిల్ల ఉప వైద్యాధికారి రజిత, అధికారులు పాల్గొన్నారు.

